Place your advertisements on website

https://rajadhanivartalu.com
call us at whatsapp

94406 62699


# రాజధాని వార్తలు

# RAJADHANI VARTALU


ఏపి రాజధాని అమరావతి రైతులు ఇప్పటికీ ప్రభుత్వం నుండి తమ వార్షిక కౌలు చెల్లింపుల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం వారి వార్షిక కౌలు వీలైనంత త్వరగా చెల్లిస్తుందని ఆశిస్తున్నాను. ప్రభుత్వం మరింత ఆలస్యం చేస్తే అవి సరైన పద్ధతి కానే కాదు- పి.హుస్సేన్ ఖాన్, ఎం.ఎస్.సి. ఎడిటర్, రాజధాని వార్తలు

rajadhanivartalu@gmail.com
94406 62699

అమరావతి సంపుటి (Vol) : 7 సంచిక (Issue) : 120 పేజీలు (Pages) : 8 వెల : రూ. 2.00 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దినపత్రిక (Andhra Pradesh Capital's First Telugu Daily)

శనివారం, 15 - 11 - 2025

94406 62699 rajadhanivartalu rajadhaniv www.rajadhanivartalu.com RNI No.: APTEL/2019/77985 Postal regd: GTR/114/2025-27 స్థాపితం : 2015

## బిహార్‌లో గెలుపు మాదే.. ఇక బెంగాల్‌లోనూ..: కేంద్ర మంత్రి



**ఇంటర్నెట్ డెస్క్:** బిహార్ అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్‌లో ఎన్డీయే కూటమి హవా కొనసాగుతోంది. మొత్తం 243 అసెంబ్లీ స్థానాలకు గానూ.. మ్యాజిక్ ఫిగర్‌ను దాటేసి 199 స్థానాల్లో స్పష్టమైన ఆధిక్యం కనబరుస్తోంది. ఆ కూటమిలోని బీజేపీ, జేడీయూ పార్టీల అభ్యర్థులు ఆధిక్యంలో దూసుకుపోతున్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర జౌళిశాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. బిహార్‌లో ఇప్పటికే తమ గెలుపు ఖాయమైందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఇక తర్వాత బెంగాల్ వంతు అని, త్వరలో అక్కడా అధికారం చేపడతామన్నారు. 'బిహార్‌ను అర్థం చేసుకున్న వారికి ఇక్కడి ప్రజలు ఆటవిక రాజ్యాన్ని కోరుకోవడం లేదని తెలుసు. ఇక్కడి ప్రజలు అవినీతిని, అరాచక నాయకత్వాన్ని తిరస్కరిస్తారు. అంకితభావంతో కూడిన బీజేపీ నేతగా చెబుతున్నా.. బిహార్‌లో ఎన్డీయే విజయం తథ్యం. ఇక బెంగాల్ వంతు. అక్కడ జరిగే ఎన్నికల్లోనూ విజయం సాధిస్తాం.' అని గిరిరాజ్ సింగ్ వ్యాఖ్యానించారు. కాగా, పశ్చిమ బెంగాల్‌లో 2026 మార్చి-ఏప్రిల్ నెలల్లో అసెంబ్లీ ఎన్నికలు జరిగే అవకాశ ముంది.

**మళ్లీ ఆయనే సీఎం.!**

బిహార్ ఎన్నికల ఫలితాలను గమనిస్తే.. అక్కడి ప్రజలు అన్యాయాన్ని వద్దనుకుంటున్నారని గిరిరాజ్ సింగ్ తెలిపారు. ఎన్డీయే అభివృద్ధికి పట్టం కట్టాలనే ఓటర్లు డిసైడ్ అయినట్టు తెలుస్తోందన్నారు. కాబట్టి ఇక ఆ రాష్ట్రం అవినీతిపరుల చేతుల్లోకి వెళ్లదని ప్రతిపక్షాలను ఉద్దేశించి అన్నారు. ఎన్డీయే అధికారంలోకి వస్తుండటంతో సీఎం అభ్యర్థిపైనా ఎలాంటి గందరగోళం ఉండదన్న మంత్రి.. నితీశ్ కుమార్ నేతృత్వంలోనే మరోసారి ప్రభుత్వం ఏర్పాటు కానుందని చెప్పుకొచ్చారు.

## 30వ సీఐఐ భాగస్వామ్య సదస్సు ప్రారంభ ప్లీనరీ సదస్సులో ప్రసంగించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

### - ప్లీనరీ సదస్సుకు హాజరైన ఆర్మేనియా, సింగపూర్, మారిషస్, నేపాల్, అంగోలా, వెనిజులా దేశాలకు చెందిన మంత్రులు యూఎన్ఓ ప్రతినిధులు













**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ సౌదీ, రష్యా, యూకే, ఆస్ట్రేలియా, జర్మనీ, శ్రీలంక, జపాన్, కెనడా తదితర దేశాల నుంచి డెలిగెట్స్ ఈ సదస్సుకు హాజరుకావటం సంతోషాన్ని కలిగిస్తోంది. సీఐఐ భాగస్వామ్య సదస్సును కేవలం పెట్టుబడుల కోసం మాత్రమే చూడొద్దు. నెట్వర్కింగ్ కోసం, మేధోపరమైన చర్చల కోసం, ఆవిష్కరణల కోసం ఏర్పాటు చేశాం. పరస్పరం పెట్టుబడుల భాగస్వామ్యంతోనే అభివృద్ధి సాధించగలం అని అంతా గుర్తించాలి. సింగపూర్ చాలా చిన్న దేశమైనా అమరావతి మాస్టర్ ప్లాన్ రూపొందించి ఇచ్చింది. ఆర్గానిక్ ఉత్పత్తిగా అరకు కాఫీ గ్లోబల్ బ్రాండ్‌గా ఎదిగింది. అక్వా ఉత్పత్తులు, నేచురల్ ఫార్మింగ్‌లోనూ ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో ఉంది. ఖనిజాలు, రేర్ ఎర్త్ మినరల్స్ విషయంలో కొత్త టెక్నాలజీలు ఉంటే వారితో పని చేసేందుకు ఏపీ సిద్ధంగా ఉంది. ఏపీలోని సుదీర్ఘ తీరప్రాంతం, గండికోట, అరకు లాంటి ప్రకృతి అందాలు పర్యాటక రంగంలో పెట్టుబడులకు అనుకూలం. అలాగే కొత్తగా భారతీయ రుచులకు సంబంధించిన రంగాల్లోనూ విస్తృత అవకాశాలు వినియోగించుకోవచ్చు. మా ప్రాంతంలోని సంప్రదాయాలు, చేతివృత్తులను ప్రోత్సహించేందుకు ఎక్స్ పీరియన్స్ సెంటర్లను డేటా లేక్, రియల్ టైమ్ డేటా ద్వారా త్వరితగతిన నిర్ణయాలు తీసుకోగలుగుతున్నాం. సాంకేతికత సాయంతో అతి తక్కువ నష్టంతోనే ప్రకృతి విపత్తులను సమర్థంగా ఎదుర్కొంటున్నాం. నూతన ఆవిష్కరణలు, యువతకు నైపుణ్యాల కోసం రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌ను ఏర్పాటు చేశాం. ఏపీలో 50 వేల ఎకరాల ల్యాండ్ బ్యాంక్ పరిశ్రమలకు, ప్రాజెక్టులకు అందుబాటులో ఉంచాం. భారత్‌లో ప్రధాని మోదీ నేతృత్వంలో సుస్థిరమైన ప్రభుత్వం ఉంది. బీహార్ రాష్ట్రంలో జరిగిన ఎన్నికల్లో ఎన్డీఏ మళ్లీ విజయం సాధించింది. ఎన్డీఏపై నమ్మకం ఉంచిన ప్రజలకు ధన్యవాదాలు. మానవాళి సంక్షేమం కోసం అంతా కలిసి పనిచేద్దామని దేశవిదేశాలకు చెందిన ప్రతినిధులకు, పారిశ్రామిక వేత్తలకు పిలుపునిస్తున్నాను.

## ఏపిలో హైడ్రో టర్బైన్ తయారీ యూనిట్ నెలకొల్పండి

### - కిర్లోస్కర్ ఎండి అలోక్ కిర్లోస్కర్‌తో మంత్రి లోకేష్ భేటీ



**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** కిర్లోస్కర్ బ్రదర్స్ లిమిటెడ్ (కెబిఎల్) ఎండి అలోక్ కిర్లోస్కర్ తో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ, రెన్యువబుల్ ఎనర్జీ లక్ష్యాలకు అనుగుణంగా హైడ్రో టర్బైన్లు, సౌర పంపింగ్ వ్యవస్థల తయారీ యూనిట్ ను ఎపిలో ఏర్పాటు చేయండి. నీటిపారుదల, మునిసిపల్ నీటి సరఫరా, పారిశ్రామిక వినియోగానికి కీలకమైన వర్టికల్ టర్బైన్ పంపుల కోసం ఏపిలో ఒక ప్రత్యేక ప్లాంట్‌ను స్థాపించండి. ఎపి పారిశ్రామిక కారిడార్లలో ముఖ్యంగా విశాఖపట్నం-చెన్నయ్ కారిడార్ లో ఐఓటి ఆధారిత మురుగునీటి పంపింగ్ వ్యవస్థ, నీటి నిర్వహణ వ్యవస్థను ఏర్పాటు చేయండి. పారిశ్రామిక, పట్టణ మౌలిక సదుపాయాల కోసం UL/FM-సర్టిఫైడ్ ఫైర్ పంపులు, పెద్ద వాల్వ్‌లను (2400 mm BFV వరకు) ఉత్పత్తి చేసే ఎస్‌పిపి పంపుల సౌకర్యాన్ని ఏర్పాటు చేయండి. ఎపిలో పారిశ్రామిక క్లస్టర్లు, స్మార్ట్ సిటీలలో భద్రతా వ్యవస్థలకు పెరుగుతున్న డిమాండ్ దృష్ట్యా అవి ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని మంత్రి లోకేష్ చెప్పారు. అలోక్ కిర్లోస్కర్ మాట్లాడుతూ... తమ సంస్థ ఉత్పత్తులను ప్రపంచ వ్యాప్తంగా 80 దేశాలకు ఎగుమతి చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం విశాఖపట్నం, విజయవాడ నగరాల్లో తమ సంస్థ కార్యాలయాలు ఉన్నాయని, ఎపి ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలిస్తామని చెప్పారు.

## ఏపీలో పెట్టుబడులకు రిలయెన్స్ గ్రీన్ సిగ్నల్



**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** సీఐఐ భాగస్వామ్య సదస్సు సందర్భంగా వివిధ సంస్థలకు చెందిన ప్రతినిధులతో ముఖ్యమంత్రి చంద్రబాబు వరుసగా భేటీలు అవుతున్నారు. రిలయెన్స్ ఇండస్ట్రీ సంస్థ ఈడీ ఎంఎస్ ప్రసాద్, ఆర్ఐఎల్ సౌతిండియా మెంటార్ మాధవరావుతో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. ఏపీలో పెట్టుబడులకు సంబంధించి కీలక అంశాలపై చర్చించారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు రిలయెన్స్ సంస్థ అంగీకారం తెలిపింది. ఏఐ డేటా సెంటర్, సోలార్ పవర్ ప్లాంట్, గ్రీన్ ఫీల్డ్ ఇంటిగ్రేటేడ్ ఫుడ్ పార్క్ ఏర్పాటు చేస్తామని ప్రకటించింది. ఏపీపై నమ్మకం ఉంచి...భారీ ఎత్తున పెట్టుబడులు పెట్టిన ముఖేష్ అంబానీకి సీఎం చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు. జీడబ్ల్యూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డేటా సెంటర్ ఏర్పాటుకు రిలయెన్స్ ముందుకు వచ్చింది. ప్రపంచంలో అత్యంత అధునాతనమైన జీపీయూలు, టీపీయూలు, ఏఐ ప్రాసెసర్‌లను హోస్ట్ చేసేలా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డేటా సెంటర్‌ను రిలయెన్స్ ఏర్పాటు చేయనుంది. జామ్‌నగర్‌లో ఉన్న రిలయెన్స్ గిగావాట్ - స్థాయి ఏఐ డేటా సెం టర్‌కు అనుబంధంగా ఏపీలో పని చేసేలా ఏఐ - డేటా సెంటర్‌ను రిలయెన్స్ సంస్థ ఏర్పాటు చేయనుంది. జామ్ నగర్, ఏపీలోని రెండు ఏఐ డేటా సెంటర్లతో ఆసియాలోనే అత్యంత బలమైన ఏఐ మౌలిక సదుపాయాల నెట్‌వర్క్‌లలో ఒకటిగా రిలయెన్స్ ఏఐ డేటా సెంటర్ రూపుదిద్దుకోనుంది. ఏపీలో ఏర్పాటు చేయబోతున్న ఏఐ డేటా సెంటర్ కోసం 6 జీడబ్ల్యూపీ సౌర విద్యుత్ ప్రాజెక్టును రిలయెన్స్ ఏర్పాటు చేయనుంది. కర్నూలులో 170 ఎకరాల్లో గ్రీన్‌ఫీల్డ్ ఇం టిగ్రేటెడ్ ఫుడ్ పార్క్‌ను ప్రపంచ స్థాయి ఆటోమేటెడ్ సౌకర్యంతో నిర్మించడానికి రిలయన్స్ ముందుకు వచ్చింది. రిలయెన్స్ పెడుతున్న ఈ భారీ పెట్టుబడుల ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా వేలాది ఉద్యోగాలకు అవకాశాలు రానున్నాయి.

## ఏపిలో వ్యాక్సిన్ తయారీ యూనిట్‌ను నెలకొల్పండి

### - భారత్ బయోటెక్ మ్యానేజింగ్ డైరెక్టర్ సుచిత్రా ఎల్లా, సిడిఓ రేచస్ ఎల్లాతో మంత్రి లోకేష్ భేటీ






**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** ప్రపంచ మానవాళిని కోవిడ్ వంటి మహమ్మారి నుంచి కాపాడిన అంతర్జాతీయస్థాయి వ్యాక్సిన్ తయారీ సంస్థ భారత్ బయోటెక్ భారత్ బయోటెక్ మ్యానేజింగ్ డైరెక్టర్ సుచిత్రా ఎల్లా, చీఫ్ డెవలప్ మెంట్ ఆఫీసర్ రేచస్ ఎల్లాతో మంత్రి రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల నారా లోకేష్ భేటీ అయ్యారు. భారత్ బయోటెక్ సంస్థ కోవాక్సిన్ (కోవిడ్ - 19), రోటావాక్ (రోటా వైరస్), టైప్ బార్ టిసివి (టైఫాయిడ్ వ్యాక్సిన్), జెన్వాక్ (జపనీస్ ఎన్సెఫలిటీస్) వంటి వ్యాక్సిన్లను తయారుచేసి ప్రపంచ వ్యాప్తంగా 80 దేశాలకు సరఫరా చేస్తోంది. సుమారు రూ.3 వేల కోట్ల వార్షికాదాయం కలిగిన ఈ సంస్థ వ్యాక్సిన్ల తయారీలో భారత్‌లో టాప్-3లో ఒకటిగా ఉంది. ఆఫ్రికా, సౌత్ ఈస్ట్ ఆసియా, లాటిన్ అమెరికా వంటి దేశాలకు ప్రధానంగా వ్యాక్సిన్ ఎగుమతి చేస్తోంది. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... అన్ని విధాలా అనుకూలతలు కలిగిన ఆంధ్రప్రదేశ్‌లో వ్యాక్సిన్ తయారీ యూనిట్ నెలకొల్పాలని కోరారు. ఈ సందర్భంగా రేచస్ ఎల్లా మాట్లాడుతూ... ప్రస్తుతం తాము మలేరియా, చికెన్ గున్యా, జికా వైరస్ వంటి




పాండమిక్ వ్యాధులకు వైరస్ తయారీ పై పరిశోధనలు సాగిస్తున్నట్లు చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ప్రతిపాదనలను పరిశీలిస్తామని అన్నారు.









టీచర్ గ్రాన్ (యు యస్ ఏ) సహాయంతో ఆర్ట్ డ్రాయింగ్‌లో పాల్గొన్న అర్హమ్ వజీర్ ఖాన్

# ఇన్నోవేటివ్ ప్రాజెక్టుల్లో సింగపూర్ కంపెనీలతో కలిసి పని చేసేందుకు ఏపీ సిద్ధం

**- ఏపీని నాలెడ్జ్ ఎకానమీగా తీర్చిదిద్దుతాం - సింగపూర్ బృందంతో ఎంఓయూ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు - సీఎం చంద్రబాబు, సింగపూర్ హెూం శాఖామంత్రి షణ్ముగం సమక్షంలో ఏపీ-సింగపూర్ మధ్య ఎంఓయూ - అర్బన్ గవర్నెన్స్, రియల్ టైమ్, డిజిటల్ గవర్నెన్స్ ట్రాన్స్ఫర్మేషన్, సుస్థిరాభివృద్ధి అంశాలపై అవగాహనా ఒప్పందం - ఒప్పంద పత్రాలను ఇచ్చిపుచ్చుకున్న మంత్రి నారా లోకేష్ - సింగపూర్ విదేశీ వ్యవహారాలు, ట్రేడ్ ఇండస్ట్రీ మంత్రి గాన్ సో హాంగ్ - విజయవాడ- సింగపూర్ మధ్య విమాన సర్వీసు నడపాలని నిర్ణయం**





**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** సింగపూర్ ప్రభుత్వం, సింగపూర్ కంపెనీలు ఇన్నోవేటివ్ ఆలోచనలతో పరిశ్రమలు నడిపిస్తాయని... ఇలాంటి ఆలోచనలతో ముందుకు వచ్చే సింగపూర్ కంపెనీలతో పనిచేసేందుకు ఏపీ ఉత్సాహంగా ఉందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, సింగపూర్ హెూం శాఖామంత్రి షణ్ముగం సమక్షంలో సింగపూర్ ప్రభుత్వంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. ఈ మేరకు మంత్రి నారా లోకేష్-సింగపూర్ విదేశీ వ్యవహారాలు, ట్రేడ్ ఇండస్ట్రీ మంత్రి గాన్ సో హాంగ్ ఒప్పంద పత్రాలను ఇచ్చి పుచ్చుకున్నారు. అర్బన్ గవర్నెన్స్, రియల్ టైమ్, డిజిటల్ గవర్నెన్స్ ట్రాన్స్ఫర్మేషన్, సుస్థిరాభివృద్ధి అంశాలపై అవగాహనా ఒప్పందం కుదిరింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ..."ప్రపంచానికి అభివృద్ధి మోడల్గా మారిన సింగపూర్ అంటే నాకు అమితమైన అభిమానం. అత్యంత బలమైన పబ్లిక్ పాలసీలు ఆ దేశంలో అద్భుతమైన అభివృద్ధికి కారణం అయ్యాయి. లీక్వాన్యూ ఃలాంటి నేతలు సింగపూర్ను అద్వితీయమైన దేశంగా మలిచారు. ఉమ్మడి రాష్ట్రంలో హైదరాబాద్ అభివృద్ధిలో భాగం అయ్యాను. ఇప్పుడు మళ్లీ అమరావతిని నిర్మించే భాగ్యం నాకు కలిగింది. కోరగానే అమరావతి బృహత్ ప్రణాళికను రూపొందించి ఇచ్చిన సింగపూర్కు ధన్యవాదాలు. మధ్యలో కొన్ని సమస్యలు ఏర్పడినా మళ్లీ రాజధానిని పునర్నిర్మిస్తున్నాం. రాష్ట్రాన్ని నాలెడ్జి ఎకానమీగా తీర్చిదిద్దుతున్నాం. దేశంలో సుస్థిరమైన ప్రభుత్వం ఉంది. గత ఆరు దశాబ్దాలుగా సుస్థిరమైన ప్రభుత్వం సింగపూర్లో ఉంది. ఇప్పుడు భారతదేశం కూడా ఆ దిశగానే అడుగులు వేస్తోంది. ప్రధాని మోదీ, ఎన్డీఏపై ప్రజలకు విశ్వాసం ఉంది. బీహార్ ఎన్నికల ఫలితాల్లో ఎన్డీఏ ప్రభుత్వం ప్రజల మద్దతుతో భారీ విజయాన్ని సాధించింది" అని సీఎం చంద్రబాబు అన్నారు.

**అద్భుతమైన ప్రయాణానికి నాంది : నారా లోకేష్**

ఈ కార్యక్రమంలో మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ...'ఏపీ - సింగపూర్ మధ్య కుదిరిన ఎంఓయూ ఓ అద్భుతమైన ప్రయాణానికి నాంది. రెండో ఛాన్స్ ఇచ్చినందుకు సింగపూర్ ప్రభుత్వానికి ధన్యవాదాలు.


పాలనలో అపారమైన అనుభవం ఉన్న సీఎం చంద్రబాబు నేతృత్వంలో ఏపీ అభివృద్ధి చెందుతోంది. సింగపూర్ అభివృద్ధి వేగాన్ని ఏపీ అందుకునేలా పని చేస్తాం' అని చెప్పారు. ఇక సింగపూర్ విదేశీ వ్యవహారాలు, వాణిజ్యం పరిశ్రమల శాఖ మంత్రి గాన్ సో హాంగ్ మాట్లాడుతూ ఏపీ- సింగపూర్ మధ్య బంధం మరింతగా బలపడాలని కోరుంటున్నామన్నారు. హెల్తీ వెల్తీ హ్యాపీ సొసైటీగా ఏపీ మారాలని ఆకాంక్షించారు. సుస్థిరాభివృద్ధి, డిజిటల్, అర్బన్ గవర్నెన్స్, డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్లో ఒప్పందాలు కుదుర్చుకుంటున్నామని గాన్ సో హాంగ్ వెల్లడించారు. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ విజయవాడ- సింగపూర్ మధ్య వారంలో మూడు రోజుల పాటు విమాన సర్వీసులు నడుస్తాయని ప్రకటించారు. ఇప్పటికే విశాఖ నుంచి సర్వీసులు నడుస్తున్నాయని తెలిపారు. సింగపూర్ మోడల్ను సీఎం చంద్రబాబు విశ్వసిస్తారని.. తాము ఆయన్ను విశ్వసిస్తామని రామ్మోహన్ నాయుడు చెప్పారు. సింగపూర్ హెూం మంత్రి షణ్ముగం మాట్లాడుతూ హెల్తీ, వెల్తీ, హ్యాపీ సొసైటీగా ఏపీని మార్చడానికి స్వర్ణాంధ్ర విజన్ చేపట్టడం సంతోషదాయకమన్నారు. సింగపూర్- ఏపీ మధ్య బలమైన బంధం ఉందని... ఏపీలో సింగపూర్ కంపెనీలకు పూర్తి సహకారం అందుతోందని చెప్పారు. అభివృద్ధిలో పరస్పర భాగస్వామ్యం అత్యంత కీలకమని షణ్ముగం అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం కుదుర్చుకుంటున్న ఒప్పందాలతో ఏపీ అభివృద్ధి ప్రయాణం వేగంగా జరగాలని కోరుకుంటున్నట్టు చెప్పారు. జాయింట్ ఇంప్లిమెంటేషన్ స్టీరింగ్ కమిటీ ద్వారా ఏపీతో తాము కుదుర్చుకున్న ఒప్పందాన్ని అమలును పర్యవేక్షిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, మంత్రి నాదెండ్ల మనోహర్, సీఎస్ విజయానంద్ తదితరులు పాల్గొన్నారు.


# యూరోపియన్ యూనియన్ పరిశ్రమల చూపు భారత్ వైపు

**- ఆమ్ ఫోరి సంస్థ సౌత్ ఏషియా డైరెక్టర్ నటాషా మజుంబర్**



**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** సురక్షితమైన పెట్టుబడులకు గమ్యంగా యూరోపియన్ యూనియన్ పరిశ్రమలు భారతదేశాన్ని గుర్తించాయని ప్రముఖ అంతర్జాతీయ పారిశ్రామిక సంఘం ఆమ్ ఫోరి సౌత్ ఏసియా డైరెక్టర్ నటాషా మజుంబర్ పేర్కొన్నారు. శుక్రవారం మధ్యాహ్నం సీఐఐ సమ్మిట్లో వృద్ధికి ముఖద్వారం: వాణిజ్యం మరియు ఆవిష్కరణల గమ్యం అంశంపై నిర్వహించిన ప్లీనరీ సెషన్-6 లో ఆమె మాట్లాడారు. భారత్, యూరోపియన్ యూనియన్ల మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం ఖరారయ్యే దశల్లో ఉందన్నారు. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం అనంతరం భారీ స్థాయిలో పెట్టుబడులు పెట్టేందుకు యూరోపియన్ పరిశ్రమలు సిద్ధంగా ఉన్నాయన్నారు. యూరోపియన్ యూనియన్ పరిశ్రమలు తమ పెట్టుబడులకు భద్రత కల్పించే ప్రాంతంగా భారత దేశాన్ని గుర్తించాయని, ఈ అవకాశాన్ని ఆంధ్ర ప్రదేశ్ వంటి రాష్ట్రాలు అందిపుచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మయన్మార్ వాణిజ్య శాఖ డిప్యూటీ మినిస్టర్ మిన్ మిన్, ఐక్యరాజ్యసమితి ఆర్థిక మరియు సామాజిక కమిషన్ కార్యదర్శి మరియు అండర్-సెక్రటరీ జనరల్ అర్మిదా సల్సియా అలిస్జ హ్బానా, కంబోడియా వాణిజ్య మంత్రిత్వ శాఖ ఉప మంత్రి పెన్ సోవిచెట్, సీఐఐ అంతర్జాతీయ మండలి సహ-చైర్మన్ నారాయణ్ సేతురామోన్, ఆసియాన్ మరియు తూర్పు ఆసియా పరిశోధన సంస్థ ఆర్థిక అధ్యక్షుడు టెట్సుయా వటనాబే తదితరులు పాల్గొన్నారు.



**విశాఖపట్నం సీఐఐ భాగస్వామ్య సదస్సు నుంచి డ్రోన్ సిటీ, స్పేస్ సిటీలకు వర్చువల్గా శంకుస్థాపన చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర వాణిజ్య-పరిశ్రమల మంత్రి పీయూష్ గోయల్**

# "రైతులకు అవసరం మేర యూరియా అందించాల్సిందే" : కాకాణి





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** సర్వేపల్లి నియోజకవర్గం, పొదలకూరు మండలం, చెన్నారెడ్డిపల్లి గ్రామంలో పర్యటించిన మాజీ మంత్రివర్యులు మరియు ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి. రైతులకు అవసరం మేర యూరియా ఇవ్వకుండా పరిమితి విధించి, కూటమి ప్రభుత్వం రైతులకు యూరియా కార్డులు పంపిణీ చేయడం ఏమిటంటూ! ఎద్దేవా చేసిన రైతులు. కూటమి ప్రభుత్వంలో అన్ని విధాలా నష్టపోయామంటూ రైతుల ఆవేదన. పెన్షన్ల మంజూరు పారదర్శకంగా కాకుండా, పక్షపాత వైఖరి ప్రదర్శిస్తున్నారంటూ కాకాణి ఎదుట వాపోయిన గ్రామస్తులు. సంక్షేమ కార్యక్రమాలు అందటం లేదు కానీ, గ్రామానికి 4 బెల్టు షాపులు పెట్టి, 24 గంటలు మద్యం అందుబాటులోకి తెచ్చారంటూ, ఆక్రోషం వెళ్లబుచ్చిన మహిళలు. జగనన్న మంజూరు చేసిన ఇళ్లను చంద్రబాబు తాను కట్టాడని చెప్పడం ఇదేమి చోద్యమంటూ ప్రజల అవహేళన. గ్రామాలలో పర్యటిస్తే, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి, కూటమి ప్రభుత్వపు అవినీతి తేటతెల్లమవుతుంది. రైతులకు యూరియా అందించలేని చంద్రబాబు రైతులకు యూరియా ఎక్కువ వాడితే క్యాన్సర్ వస్తుందని ప్రచారం చేయడం తన దివాళాకోరుతనానికి నిదర్శనం. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పోరాటం చేసైనా సరే, రైతులకు అవసరం మేర యూరియా అందిస్తాం. జగనన్న ఇళ్లు మంజూరు చేస్తే, అవినీతి జరిగిందంటూ గగ్గోలు పెట్టే సోమిరెడ్డి, 18 నెలల్లో ప్రజా సొమ్ము దోచుకోవడం తప్ప, ఒక్క ఇళ్లు అయినా మంజూరు చేశాడా! జగనన్న హయంలో కట్టిన ఇళ్లను చంద్రబాబు నిస్సిగ్గుగా తన ఖాతాలో వేసుకొని గృహప్రవేశాల పేరిట నాటకాలు ఆడుతున్నాడు. పెన్షన్ల మంజూరులో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పారదర్శకంగా అర్హులందరికీ మంజూరు చేస్తే, చంద్రబాబు ప్రభుత్వం పక్షపాత ధోరణితో అర్హులకు మొండి చెయ్యి చూపిస్తుంది. రైతులకు అవసరం మేర ట్రాన్స్ ఫార్మర్లు అందుబాటులో ఉంచి, ఎప్పటికప్పుడు కొత్త కనెక్షన్లు మంజూరు చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డిది. చంద్రబాబు ప్రభుత్వంలో కొత్త కనెక్షన్ల కోసం రైతులు నానా తిప్పలు పడుతూ, ట్రాన్స్ ఫార్మర్లు కాలిపోతే దిక్కు లేక రైతులు పడే బాధలు వర్ణాతీతం. స్థానిక శాసనసభ్యుల అండదండలతోనే ఊరికి 4 బెల్టు షాపులు పుట్టుకొచ్చాయి. బెల్టు షాపుల ద్వారా 24 గంటలు మద్యం సరఫరా కావడం, అందులో కల్తీ మద్యం కలవడం, ప్రజల ప్రాణాలను బలిగొంటుంది. గ్రామాల అభివృద్ధి, ప్రజల సంక్షేమం ఆలోచన చేసి, ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి సచివాలయ వ్యవస్థను తీసుకొని వచ్చారు. సచివాలయ వ్యవస్థ పేరు మార్చి చంద్రబాబు నీరు గార్చే ప్రయత్నం చేస్తున్నాడు. అధికారం ఉన్నా, లేకున్నా ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ, కష్టసుఖాల్లో పాలుపంచుకుంటాం. మాజీ మండల పరిషత్ అధ్యక్షులు, కాకాణి కుటుంబ శ్రేయోభిలాషి నోటి మాలకొండారెడ్డి పెద్దకర్మకు హాజరై, నివాళులర్పించిన కాకాణి. ఇటీవల మృతి చెందిన వెల్మిరెడ్డి మల్లికార్జున్ రెడ్డి, వెల్మిరెడ్డి యానాదమ్మ కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి కాకాణి.

# వైద్య సేవలో నియో విజన్ సేవలు మరువలేనివి : టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు

**భీమునిపట్నం, (రాజధాని వార్తలు):** చూపు కోల్పోయిన అభాగ్యులకు కంటిచూపును రప్పించి వారి కళ్ళల్లో వెలుగులు నింపడమే ధ్యేయంగా పని చేస్తూ విశిష్టసేవలు అందిస్తున్న నియోవిజన్ ఆసుపత్రి వైద్యుల సేవలు మరువలేనివని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు అన్నారు. భీమిలి జోన్ 3వ డివిజన్ మెయిన్ రోడ్డులో నూతనంగా నిర్మించిన వాణిజ్య సముదాయం ఆవరణలో నియోవిజన్ ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో కంటి చూపుకు సంబందించిన మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయగా 200 మందికి పైగా బాధితులకు కళ్ళను పరీక్షించి వారికి కావలసిన వైద్య సేవలు అందించారు. 20 మందికి మెడికల్ క్యాంపు ఆవరణలోనే కళ్ళజోడులను అందించగా, 30 మందికి కాటరాక్ట్ సమస్య ఉందని సర్జరీకి సిపార్సు చేసారు. ఈ సందర్భంగా గంటా నూకరాజు మాట్లాడుతూ నియో విజన్ సేవలు అద్భుతంగా ఉన్నాయని అన్నారు. ఎంతోమంది పేదలకు ఉచితంగా కళ్ళ పరీక్షలు నిర్వహించి అక్కడకక్కడే మందులు అందించడం, కళ్ళజోడు అందించడం జరిగిందని అన్నారు. నియో విజన్ సేవలు ఇంకా మున్ముందు మా భీమిలి ప్రజలకు అందించాలని గంటా నూకరాజు ఆసుపత్రి సిబ్బందికి విజ్ఞప్తి చేసారు.

# నారాయణ గోమతి సీబీఎస్ఈలో లాంఛనంగా ప్రారంభమైన క్రీడా పోటీలు

**-రాష్ట్రస్థాయి స్కేటింగ్ పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులను అభినందించిన కోర్ డీన్ కె ఎస్ ఆర్**





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నగరంలోని స్థానిక గోమతి నగర్ నారాయణ గోమతి సిబిఎస్ఈ కళాశాలలో నారాయణ ప్రీమియర్ లీగ్ పోటీలు గురువారం లాంఛనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నారాయణ విద్యాసంస్థల కోర్డిన్ కే శ్రీనివాసరావు విచ్చేసి క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారాయణ విద్యాసంస్థల జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి గారి సూచనల మేరకు విద్యార్థుల్లో మానసికల్లాసానికి క్రీడలు దోహదపడతాయి అన్నారు తమ కళాశాలలో విద్యార్థులకు చదువుతోపాటు వివిధ రకాల క్రీడా పోటీలు యోగ స్కిల్ డెవలప్మెంట్ వంటి కార్యక్రమాలు నిర్వహించి వారిని అన్ని రంగాలలో నిష్ణాతులుగా తీర్చిదిద్దుతున్నామన్నారు. అనంతరం ఇటీవల కాకినాడలో జరిగిన రాష్ట్రస్థాయి స్కేటింగ్ పోటీలలో గెలుపొంది బ్రాంజ్ మెడల్స్ సాధించిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ సుధీర్ ఆర్ఐ ఆదిశేషయ్య, అధ్యాపకులు, పి ఈ టి సిబ్బంది పాల్గొన్నారు.

# అప్పినపల్లి గ్రామస్తులను మెచ్చుకున్న పవన్.. ఎందుకంటే



**అమరావతి, (రాజధాని వార్తలు):** ఎర్రచందనం అక్రమ రవాణాను అడ్డుకున్న ప్రజలను ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అభినందించారు. ఎర్రచందనాన్ని అక్రమంగా తరలిస్తున్న స్మగ్లర్ల వాహనాన్ని అప్పినపల్లి గ్రామస్తులు వెంబడించి మరీ పట్టుకున్నారు. దీంతో అప్పినపల్లి గ్రామస్తుల ధైర్యాన్ని పవన్ మెచ్చుకున్నారు. పవన్ స్ఫూర్తితోనే స్మగ్లర్లను పట్టుకున్నామని ప్రజలు చెప్పుకొచ్చారు. ఈ వివరాలను డిప్యూటీ సీఎం సామాజిక మాధ్యమం ఎక్స్లో పోస్ట్ చేశారు. శుక్రవారం ఉదయం తిరుపతి ఫ్లయింగ్ స్క్వాడ్ పులిచర్ల వద్ద తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో ఒక టవెరా వాహనం అనుమానాస్పదంగా దూసుకు వెళ్లింది. అటవీ అధికారులు ఆ వాహనాన్ని వెంబడించగా వారు బెంగళూరు వైపు వేగంగా వెళ్లిపోయారు. మార్గమధ్యంలో వాహనం నుంచి దూకి ఇద్దరు వ్యక్తులు పరారయ్యారు. వాహనంలో ఉన్న డ్రైవర్ వేగంగా నడుపు కొంటూ ముందుకు వెళ్లాడు. అయితే అటవీ శాఖ అధికారులు ఇచ్చిన సమాచారంతో చిత్తూరు జిల్లా, అప్పినపల్లి గ్రామస్తులు ఆ వాహనాన్ని వెంబడించారు. దీంతో డ్రైవర్ కూడా వాహనాన్ని ఒక పక్కన ఆపి పారిపోయాడు. అటవీ శాఖ అధికారులు, పోలీసులు ఆ వాహనాన్ని తనిఖీ చేయగా అక్రమంగా తరలిస్తున్న 10 ఎర్రచందనం దుంగలు దొరికాయి. ఎర్రచందనం దొంగల ఆట కట్టించే క్రమంలో గ్రామస్తులు చూపిన చొరవ, ధైర్యాన్ని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మెచ్చుకున్నారు. అలాగే అటవీశాఖ అధికారులు, పోలీసులను పవన్ కళ్యాణ్ అభినందించారు.

# అధికారంలో ఉంటే దోపిడీ...లేదంటే బ్లాక్ మెయిలింగ్..ఇదీ కాకాణి నైజం





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** ప్రజలకు ఉపయోగపడేలా పరిశ్రమలు తేవాలని మేం ప్రయత్నిస్తుంటే....ఆయనేమో అర్ధరాత్రి అల్లుడి పేరుతో 57 ఎకరాలు రాయించేసుకున్నాడు. అన్నీ అనుకూలతలు కలిగిన ఈ ప్రాంతాన్ని అద్భుతమైన ఎంఎస్ఎంఈ పార్కుగా తీర్చిదిద్దుతాం. వెంకటాచలం మండలం రామదాసు కండ్రిగలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న ఎంఎస్ఎంఈ పార్కు స్థలాన్ని పరిశీలించి, శిలాఫలకం ఏర్పాటు సందర్భంగా సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి. కూటమి ప్రభుత్వం వచ్చాక రామదాసుకండ్రిగ 57 ఎకరాల్లో పారిశ్రామిక వాడ నిర్మిస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా ఎంఎస్ఎంఈ పార్కులకు సీఎం చంద్రబాబు నాయుడు వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. వెంకటాచలం మండలంలో జాతీయ రహదారికి అత్యంత సమీపాన రామదాసుకండ్రిగ వద్ద పోర్టు రోడ్డు పక్కన పారిశ్రామిక వాడ ఏర్పాటు చేస్తున్నారు. మొదటి విడతగా 57 ఎకరాల్లో లేఅవుట్ నిర్మాణానికి టెండర్ ప్రక్రియ కూడా ప్రారంభమైంది. మొన్న కలెక్టరేట్‌లో ఆవిష్కరించిన శిలాఫలకాన్ని ఈ రోజు ఇక్కడ ఏర్పాటు చేశాం. లేఅవుట్ ఏర్పాటైన తర్వాత 7 సెంట్లు, 14 సెంట్లు, 39 సెంట్లుగా స్థల కేటాయింపులు జరుగుతాయి. చిన్న, మధ్య తరహా పరిశ్రమలు ఏర్పాటు చేసే వారికి ఈ ఎంఎస్ఎంఈ పార్కు ఉపయోగపడుతుంది. చెన్నై- కోల్ కతా జాతీయ రహదారి, కృష్ణపట్నం పోర్టు, పామాయిల్ ఫ్యాక్టరీలకు దగ్గరలో ఈ పార్కు ఉంటుంది. త్వరలో దగదర్తి వద్ద ఎయిర్ పోర్టు కూడా అందుబాటులోకి రాబోతోంది. అన్నివిధాల అనుకూలమైన పారిశ్రామిక కేంద్రంగా రామదాసుకండ్రిగ ఎంఎస్ఎంఈ పార్కు రూపుదిద్దుకుంటుంది. మంచి పరిశ్రమలు రావాలని, తద్వారా స్థానిక యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆశిస్తున్నాం. పన్నుల రూపంలో పంచాయతీకి ఆదాయాలు కూడా పెరుగుతాయి. అందుబాటులో ఉన్న భూముల్లో పరిశ్రమలు తీసుకొచ్చి స్థానికులకు ఉపయోగపడేలా మేం ప్రయత్నం చేస్తున్నాం. గతంలో అధికారం వెలగబెట్టిన మాజీ మంత్రి ప్రజాపయోగాలను పట్టించుకోకుండా ఈ 57 ఎకరాలను అల్లుడికి కట్టబెట్టాడు. 2004లో రేపు ఎన్నికల షెడ్యూల్ విడుదల అవుతుందనే సమయంలో అర్ధరాత్రి వేళ కాకాణి అల్లుడికి భూములు కేటాయిస్తూ జీఓ విడుదలయింది.

అల్లుడి కోసం ఒక బినామీ కంపెనీ పేరుతో 57 ఎకరాలు కేటాయించేశారు. ఆ కంపెనీలో కాకాణి అల్లుడి కూడా అప్పటికప్పుడే రంగప్రవేశం చేశారు. ఇలాంటి దొంగ పనులన్నీ చేసి ఇప్పుడు నేను కోట్లు సంపాదిస్తున్నానంటూ దొంగ సాక్షిలో అడ్డగోలు రాతలు రాయిస్తున్నాడు. అప్పుడేమో విదేశాల్లో వెయ్యి కోట్లు అన్నాడు..ఇప్పుడేమో నేను, నాకొడుకు వంద కోట్లు సంపాదిస్తున్నామంటూ నిత్యం పాటెత్తుకున్నాడు. ఈ వందల కోట్లు దాచిపెట్టడానికి స్టాకింగ్ పాయింటుగా కరోనా హౌస్ అద్దెకు ఇవ్వమంటే స్పందించడు. నన్ను నా కొడుకును నోటి నిండా తిట్టడం, కడుపు నిండా తిని కరోనా హౌస్‌లో పనుకోవడమే ఆయన దినచర్య. అధికారంలో ఉంటే దోపిడీ....అధికారం లేకపోతే బ్లాక్ మెయిలింగ్..ఇదీ కాకాణి నైజం. అడ్డమైన పనులన్నీ చేసి 204 రోజులు చింతామణిలో కాపురం చేసొచ్చిన కాకాణి కూడా మా నాయకుడు చంద్రబాబు నాయుడు గురించి మాట్లాడటం హాస్యాస్పదం. చంద్రబాబు నాయుడు పేరు ఎత్తే అర్హతే వాళ్లకు లేదు.

# చింతారెడ్డిపాలెం జంక్షన్ వద్ద అండర్ పాస్ ఏర్పాటుకు ఉత్తర్వులు జారీ

**- టెండర్లు పిలవాలని ఉత్తర్వుల్లో పేర్కొన్న ఎన్‌హెచ్ఏఐ అధికారులు - వెహికల్ అండర్ పాస్ తీసుకువచ్చిన ఎంపీ వేమిరెడ్డికి ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు : టిడిపి నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి**



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అవిశ్రాంత కృషితో జాతీయ రహదారి-16 పై చింతారెడ్డిపాలెం జంక్షన్ వద్ద వెహికల్ అండర్ పాస్ వచ్చిందని తెలుగుదేశం పార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి అన్నారు. ఇందుకు సంబంధించి జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ కూడా నవంబర్ 11న ఉత్తర్వులు జారీ చేసిందని, ఎన్‌హెచ్ఏఐ ప్రాంతీయ కార్యాలయం అధికారులు టెండర్లు పిలవనున్నట్లు వెల్లడించిందని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నో ఏళ్ల కల విపిఆర్ శ్రమతో నెరవేరిందని హర్షం వ్యక్తం చేశారు. మొత్తం ఆరు లైన్లుగా రహదారి ఉండనుందని చెప్పారు. వెహికల్ అండర్ పాస్ ఏర్పాటుతో స్థానిక ప్రజలకు ఇబ్బందులు తప్పుతాయని ల, రహదారి ప్రమాదాలు చోటు చేసుకోకుండా ఉంటుందని పేర్కొన్నారు. నిత్యం భయంతో బతికే ప్రజలకు ఇది ఎంతో ఉపశమనం కలిగిస్తుందని అన్నారు. ఈ ఏడాదిన్నర కాలంలో ఐదారు సార్లు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీను ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కలిశారని, ప్రజల క్షేమం కోసం పాటుపడే ఇలాంటి వ్యక్తి మరొకరు ఉండరని అన్నారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ అధికారిక ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో త్వరలోనే టెండర్లు పూర్తయి పనులు ప్రారంభమవుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడుకి, నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కి స్థానిక ప్రజల తరపున కేతంరెడ్డి వినోద్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# మెడికల్ కళాశాలు ప్రైవేట్ పరం చేస్తే సహించేది లేదు



**భీమునిపట్నం, (రాజధాని వార్తలు):** ప్రజా వైద్యాన్ని ప్రైవేట్ పరం చేస్తే సహించేది లేదని నియోజకవర్గం వైకాపా ఇంచార్జి చిన్న శ్రీను అన్నారు. మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ వ్యతిరేకంగా జరిగిన ర్యాలీలో భీమిలి నియోజకవర్గం సమన్వయకర్త చిన్న శ్రీను, వారి కుమార్తె సిరమ్మ, ఎంఎల్‌సి వరుదు కళ్యాణి తగరపువలస నుండి భీమిలి ఆర్డీఓ కార్యాలయం వరకు జరిగిన భారీ బైక్ ర్యాలీ (ప్రజా ఉద్యమం ర్యాలీ) లో పాల్గొని తహసీల్దార్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా చిన్న శ్రీను మాట్లాడుతూ ప్రైవేటికరణ పేరుతో పేదవాడికి వైద్యం గాని, వైద్య విద్య గాని అందకుండా ఈ కూటమి ప్రభుత్వం దూరం చేస్తుందని అన్నారు. దీనికి సంబంధించి కోటి సంతకాల సేకరణలో భాగంగా, ప్రతి నియోజకవర్గానికి 50వేల సంతకాల చొప్పున సేకరించే కార్యక్ర మం చేపట్టడం జరిగిందని అన్నారు. గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వం లో 8500 కోట్లు ఖర్చుతో 17 మెడికల్ కాలేజీల నిర్మాణాన్ని చేపట్టి, అందులో ఏడింటిని పూర్తి చేసి, ఐదు కాలేజీలను ప్రారం భించడం జరిగిందని, మిగతా 10 కాలేజీల నిర్మాణం వివిధ దశల్లో పూర్తి కావాల్సి ఉందని అన్నారు. అయితే కూటమి ప్రభుత్వం ఈ 17 నెలల కాలంలో 2.50 లక్షల కోట్ల అప్పులు చేసి, ఏడాదికి 1000 కోట్ల చొప్పున ఐదేళ్లలో 5వేల కోట్లు ఖర్చు చేసి 10 మెడికల్ కాలేజీ లను పూర్తి చేయడం భారంగా భావిస్తూ వీటిని ప్రైవేటుపరం చేయడానికి ముందుకు వెళుతుందని అన్నారు. ఎం ఎల్ సి వరదు కళ్యాణి మాట్లాడుతూ మెడికల్ కళాశాలలు తమ బినామీలకు అప్పగించి వైద్య రంగాన్ని నిర్వీర్యం చేయడానికి చంద్రబాబు చూస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గం ఎస్ ఈ సి మెంబర్లు, రాష్ట్ర కార్యదర్శిలు, మండల పార్టీ అధ్యక్షులు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, జిల్లా, నియోజకవర్గ అనుబంధ విభాగాల అధ్యక్షులు, రాష్ట్ర, జిల్లా మరియు మండల పార్టీ కమిటీలలో వివిధ హోదాలో గల సభ్యులు, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, సర్పంచ్లు, ఎంపీటీసీలు, సోషల్ మీడియా కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద ఎత్తున్న ప్రజా సంఘాలు విద్యార్థి సంఘాలు పాల్గొన్నారు.

# వారాంతపు సమీక్ష సమావేశంలో ఇంజనీరింగ్ విభాగంతో సమీక్ష సమావేశం నిర్వహించిన కమిషనర్ వై.ఓ నందన్.



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ వారాంతపు సమీక్ష సమావేశంలో భాగంగా ఇంజనీరింగ్ విభాగంతో గురువారం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా ప్రతి సచివాలయ అమెనిటీస్ కార్యదర్శి వారి సచివాలయ పరిధిలో ప్రతిరోజు నీటి నాణ్యత గమనించాలని, అదేవిధంగా కొళాయిలకు సంబంధించి లీకేజెస్ గుర్తించి వాటిని నిరోధించాలని ఆదేశించారు. వర్షాకాల నేపథ్యంలో ఇంకా డీసిల్టేషన్ పూర్తిగాని మేజర్ కాలువలలో సిల్ట్ తొలగించాలని, వర్షపు నీరు పారుదలకు ఉన్న అడ్డంకులు గుర్తించి నీటి ప్రవాహం సాఫీగా జరిగేలా తగిన చర్యలు తీసుకోవలసినదిగా ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. సచివాలయాల పరిధిలో డోర్ టు డోర్ సర్వే నిర్వహించి తాగునీటి కుళాయిలను గుర్తించాలని, అనధికార తాగునీటి కుళాయిలను క్రమబద్ధీకరించాలని కమిషనర్ ఆదేశించారు. ప్రతి కార్యదర్శి నిర్దేశించిన రోజు వారి లక్ష్యాలను కచ్చితంగా అందుకోవాలని, అలా అందుకోని సిబ్బంది పై చర్యలు తీసుకొనుటకు వెనుకాడమని స్పష్టం చేశారు. అన్ని సమయాలలో సమస్యలపై స్పందించే విధంగా అధికారులు సిబ్బంది 24 × 7 ప్రజలకు అందుబాటులో ఉండాలని కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఈ.ఈలు శేషగిరిరావు, అనిల్ కుమార్, ఉద్యాన శాఖ అధికారి నరసింహారావు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, అసిస్టెంట్ ఇంజనీర్లు, వార్డు సచివాలయ అమెనిటీస్ కార్యదర్శులు, ఫిట్టర్లు, ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# వెహికల్ అండర్ పాస్ తీసుకు వచ్చిన ఎంపీ వేమిరెడ్డికి జిల్లా ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు

## - టిడిపి సీనియర్ నాయకులు సిద్దు సుబ్బారెడ్డి





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ప్రత్యేక శ్రద్ధతో జాతీయ రహదారి-16 పై నెల్లూరు చింతారెడ్డిపాలెం జంక్షన్ వద్ద వెహికల్ అండర్ పాస్ వచ్చిందని తెలుగుదేశం పార్టీ నాయకులు సిద్దు సుబ్బారెడ్డి ఈ సందర్భంగా తెలియజేశారు. ఇందుకు సంబంధించి జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ కూడా నవంబర్ 11న ఉత్తర్వులు జారీ చేసిందని, ఎన్‌హెచ్ఏఐ ప్రాంతీయ కార్యాలయం అధికారులు టెండర్లు పిలవనున్నట్లు వెల్లడించారు ఎన్నో ఏళ్ల జిల్లా ప్రజల కల ఎంపీ విపిఆర్ శ్రమతో నెరవేరిందని హర్షం వ్యక్తం చేశారు. మొత్తం ఆరు లైన్లుగా రహదారి ఉండనుందని వెహికల్ అండర్ పాస్ ఏర్పాటుతో ప్రజలకు ఇబ్బందులు తప్పుతాయని రహదారి ప్రమాదాలు చోటు చేసుకోకుండా ఉంటుందని . జిల్లా ప్రజల సంక్షేమం అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడే ఎంపీ వి.పి.ఆర్ లాంటి మనసున్న నాయకులు జిల్లా ప్రజలకు దొరకడం నిజంగా తమ అదృష్టంగా భావిస్తున్నామని జిల్లా ప్రజలందరి నుండి వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని ఈ సందర్భంగా సిద్దు సుబ్బారెడ్డి తెలియజేశారు.

# పి.గన్నవరం నియోజకవర్గ ఇంచార్జ్ గన్నవరపు శ్రీనివాస్ రావు హౌస్ అరెస్ట్

**- మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వ్యతిరేకంగా తలపెట్టిన శాంతియుత ర్యాలీని పోలీసులతో అడ్డుకున్న కూటమి ప్రభుత్వం హౌస్ అరెస్ట్‌లు**








**అయినవిల్లి, (రాజధాని వార్తలు):** మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వ్యతిరేకంగా వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో గన్నవరంలో తలపెట్టిన శాంతియుత ర్యాలీ అడ్డుకున్నందుకు పి.గన్నవరం వైస్సార్సీపీ ఇంచార్జ్ గన్నవరపు శ్రీనివాసరావు ను అయినవిల్లి స్వగ్రాంలోహౌస్ అరెస్ట్ చేశారు అరెస్టు చేసిన వెంటనే పి.గన్నవరం అబ్జర్వర్ చింతలపాటి శ్రీనివాసరాజు సంఘీభావం తెలియజేసి, మండల నాయకులు భారీగా కార్యకర్తలు తరలవొచ్చి గన్నవరపు సంఘీభావం తెలియజేసి ఆయన వెంట నిలిచారు. ఈ సందర్భంగా గన్నవరపు శ్రీనివాస్ రావు మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో శాంతియుతంగా నిర్వహిస్తుంటే ర్యాలీని అడ్డుకోవడం ఎంతవరకు కరెక్ట్ అని, కూటమి ప్రభుత్వంని నిలదీశారు రెడ్ బుక్కు పాలన, రాక్షస పాలన నడుస్తుందని, అక్రమ కేసులకు భయపడేది లేదని ఒక నియోజకవర్గ ఇన్చార్జిగా మెమోరండం ఇవ్వడానికి వెళుతున్నానని పోలీసులకు ఎంత చెప్పిన, గృహ నిర్బంధం చేశారు నియోజకవర్గ అబ్జర్వర్ చింతలపాటి శ్రీనివాసరాజు మాట్లాడుతూ ఇటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వెళ్లి హెడ్ క్వార్టర్‌లో మెమోరాండం సమర్పిస్తామని అని చెప్పిన పోలీసులు ర్యాలీని అడ్డుకున్నారు. ఈ కూటమి ప్రభుత్వం వల్ల ప్రజల సమస్యలను తెలియజేయకుండా గొంతు నొక్కుతున్నారని, ప్రజలు గమనిస్తూనురని ఆయన ఆవేదన చెందారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు అనుబంధ కమిటీ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపేటలో ఘనంగా లక్షపత్రి పూజ వన సమారాధన



**కొత్తపేట, (రాజధాని వార్తలు):** కార్తీక మాసం పురస్కరించుకుని కొత్తపేట హరిహర దేవాలయ ప్రాంగణంలో ఘనంగా పూజ నిర్వహించారు. అర్చక స్వామి శ్రీనివాస శర్మ ఆధ్వర్యంలో లక్ష పత్రి పూజ రుద్రహోమం తదితర కార్యక్రమాలు ఉదయం నుండి సాయంత్రం వరకు నిర్వహించారు. అనంతరం సలాది రామ్మోహన్రావు చిన్ని గిడుగు రామకృష్ణ తదితరుల సహకారంతో అన్న సమారాధన కార్యక్రమం జరిగింది. వేలాది మంది భక్తులు ఈ పూజారి కార్యక్రమంలో పాల్గొని అన్న ప్రసాదాలు స్వీకరించారు.

# సంపాదకీయం

## రాజకీయ లబ్ధి కోసమే రాహుల్ కుట్రలు

"పరిపాలన చేస్తున్నప్పుడు- 'ప్రజల్ని ఎదగనివ్వ కూడదు, ఎదిగితే ఎదురుతిరుగుతారు.' పరిపాలనలో లేనప్పుడు- 'ఎదగలేకపోయారు' అని రెచ్చగొట్టి మళ్లీ అధికారంలోకి వచ్చే ప్రయత్నం చేయాలి." ఈ సింపుల్ లాజిక్‌తో దేశాన్ని ఏడు దశాబ్దాలుగా నాశనం చేస్తూ వచ్చిన నెహ్రూ పరివారం ఇప్పటికీ మారలేదు. 'దేశమంటే మా ఆస్తి' అనుకునే ఆ పరివారంలో తెలివి మీరిన వారసుడు రాహుల్‌గాంధీ. నాడు తమ పూర్వీకులు చేసిన కుట్రల్నే నేడు ఆయన దేశంపై చేస్తున్నారు. కానీ చేతిలో అధికారం లేదు. కాబట్టి ప్రజల మధ్య చిచ్చుపెట్టి మళ్లీ అధికారంలోకి వచ్చేందుకు కులాన్ని ఆయుధంగా ఎంచుకున్నారు. బిహార్ ఎన్నికల ప్రచారంలో రాహుల్ 'సైన్యానికి, న్యాయవ్యవస్థ'కు కులాన్ని అంటగట్టేశారు. 'పదిశాతం జనాభా ఉన్న కులాలే ఆయా వ్యవస్థల్ని నడిపిస్తున్నాయని, బడుగు, బలహీన వర్గాలకు అవకాశం రాలే'దని మొసలి కన్నీళ్లు కార్చారు. అదే నిజమైతే ముందుగా ఆ బడుగు, బలహీనవర్గాలన్నీ కలిసి నిర్దాక్షిణ్యంగా శిక్షించాల్సింది రాహుల్‌తో సహా నెహ్రూ పరివారాన్నే. ఎందుకంటే స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి రెండు తరాల పాటు వారే దేశాన్ని పరిపాలించారు. దేశ ప్రజలందర్నీ సమానంగా అభివృద్ధి చేయాల్సిన బాధ్యత తీసుకున్న కాంగ్రెస్ పార్టీ అత్యంత ఘోరంగా ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలను ఎదగనీయకుండా చేసింది. ఎప్పటికీ వారిని ఆశలపల్లకిలో ఉంచి ఓటు బ్యాంకుగా మార్చుకుంది. ఫలితంగా వారు ఏడు దశాబ్దాల తర్వాత కూడా వెనుకబడే ఉన్నారు. ఇప్పుడు ఆ వెనుకబాటునే చూపించి రాహుల్‌గాంధీ మరోసారి వారిని రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందాలనుకుంటున్నారు. కాంగ్రెస్ పాలనలో డా. బి.ఆర్. అంబేడ్కర్ (1950లో మొదటి చట్టం) ప్రభావంతో ఎస్సీ, ఎస్టీలకు 22.5శాతం రిజర్వేషన్లు (విద్య, ఉద్యోగాలు) అమలు చేశారు. 1990లో మండల్ కమిషన్ (ఓబిసిలకు 27శాతం)ను వీపీ సింగ్ (కాంగ్రెస్ మద్దతు) అమలు చేశారు. కానీ, కాంగ్రెస్ అధికారంలో ఉన్న ఆ అరవై ఏళ్లలో ఈ వర్గాల స్థితిగతుల్లో పెద్ద మార్పేమీ లేదు. నాటి కాంగ్రెస్ నాయకత్వంలో అగ్రవర్ణాల ఆధిపత్యం ఎక్కువగా ఉండేది. నెహ్రూ, ఇందిరా పాలనలో ఎస్సీలకు మంత్రి పోస్టులు కేవలం 5 శాతం మాత్రమే. కాంగ్రెస్ పాలనలో ఆర్‌టిఇ (2009) వంటి చట్టాలు వచ్చినా బీసీ, ఎస్సీ, ఎస్టీలకు సమానవిద్య అందలేదు. 1991 సంస్కరణల తర్వాత ఆర్థికవృద్ధి అర్బన్ ఎలైట్‌కు మాత్రమే పరిమితమైంది. ఇవన్నీ కాంగ్రెస్‌కు తెలియక కాదు. 'సామాజిక న్యాయం' పేరు చెప్పి, కార్పొరేట్ లాబీలకు తమ పార్టీ మొగ్గు చూపిందని రాహుల్‌గాంధీ గత ఏడాది స్వయంగా ఒప్పుకున్నారు. నాడు కాంగ్రెస్ ఉద్దేశపూర్వకంగానే 'వెనుకబడిన వర్గాల జాతీయ కమిషన్‌కు రాజ్యాంగ హోదా'ను అమలు చేయలేదు. 2004 నుంచి 2014 మధ్యకాలంలో పదేళ్లపాటు రాహుల్ రాజ్యాంగేతరశక్తిగా అధికారంలో ఉన్నారు. ఏకంగా తమ సొంత ప్రభుత్వ కేంద్ర కేబినెట్ నిర్ణయాల పత్రాలను మీడియా సమావేశంలో చించి, చెత్తబుట్టలో వేసి అధికారం చెలాయించారు. కానీ... బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత దేశ ప్రజలందర్నీ సమానంగా అభివృద్ధి చేసే బాధ్యతను తీసుకుంది. 70 ఏళ్ల పాటు కొనసాగిన వివక్షను తొలగించి, అందర్నీ సమాన స్థాయికి తీసుకురావడానికి ఓ యజ్ఞమే చేస్తోంది. నేడు చీఫ్ జస్టిస్ స్థాయికి ఓ దళిత బహుజనుడు ఎదిగారంటే దానికి కారణం ఎవరో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. 2014లో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఈడబ్ల్యూఎస్‌కు 10 శాతం రిజర్వేషన్, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ అమలు, పిఎం కాలేజ్ ఆఫ్ ఎక్సలెన్స్, స్కాలర్‌షిప్స్... వంటి చర్యలతో ఈ వర్గాల లిటరసీ రేటు 10-15 శాతానికి పెరిగింది. ఉద్యోగాల్లో ప్రాతినిధ్యం 20 శాతానికి చేరింది. ఎన్ఎస్ఎస్ఓ 2023 రిపోర్ట్ ప్రకారం, ఈ వర్గాలు జిడిపిలో కంట్రిబ్యూషన్ 12 శాతానికి పెరిగింది (2014లో ఇది కేవలం 8 శాతం). సుప్రీం కోర్టు జడ్జిల్లో 4/34 (12 శాతం), ఐఏఎస్‌లో ఓబీసీ 18శాతం, ఎస్సీ 15శాతం, ఎస్టీ 6 శాతం - మొత్తం 39 శాతం ప్రాతినిధ్యం లభిస్తోంది. ఈ ప్రగతి 'సబ్‌కా సాథ్ - సబ్‌కా వికాస్' అజెండాతో జరిగింది. నీతి ఆయోగ్ 2024 రిపోర్ట్ ప్రకారం 2014-24 మధ్య ఈ వర్గాలు 2.5 కోట్ల పీఎం ఆవాస్ ఇళ్లు, 10 కోట్ల ఉజ్వల కనెక్షన్లు పొందాయి. ఆయా వర్గాల్లో ఆర్థిక అభివృద్ధి 8.5శాతం పెరిగింది. బీజేపీ పాలనలో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు రిజర్వేషన్ల అమలు మెరుగుపడింది. డిఏపిటి ప్రకారం 2023లో ఉద్యోగాల్లో ఎస్సీ, ఎస్టీ నియామకం రేటు 85 శాతంగా ఉన్నట్లుగా ప్రకటించింది. 2014లో ఇది 70 శాతం శాతమే. విద్యలో పిఎం విద్యా లక్ష్మ్, 6,000 పిఎం శ్రీ విద్యాల యాలు- ASE= 2024: ఎస్సీ, ఎస్టీ లిటరసీ 72శాతం (2014లో 62 శాతం), ఓబీసీ 78 శాతం (నాడు 68 శాతం). ఆర్థికంగా చూస్తే... జన్‌ధన్ యోజన (50 కోట్ల అకౌంట్లు, 70 శాతం-ఎస్సీ, ఎస్టీ, /ఓబీసీ), ముద్రా లోన్‌లు (60శాతం ఈ వర్గాలకే) ఇచ్చారు. %RBI% ఆర్‌బిఐ 2024 రిపోర్టు ప్రకారం ఈ వర్గాలు ఎంఎస్ఎంఇలలో 45 శాతం లబ్ధి పొందుతున్నాయి (2014లో ఇది 30 శాతం మాత్రమే). 2014-24 మధ్య ఈ వర్గాలు 15 మిలియన్ల ఉద్యోగాలు పొందాయని.. పేదరికం 25 శాతం నుంచి 12 శాతానికి తగ్గిందని నీతి ఆయోగ్ స్పష్టంగా తెలిపింది. మోదీ ప్రభుత్వం చేపట్టిన 102వ రాజ్యాంగ సవరణ చట్టం, 2018 ద్వారా 'వెనుకబడిన వర్గాల జాతీయ కమిషన్ (ఎన్‌సిబిసి)కు రాజ్యాంగ హోదా' కల్పించడం భారత ప్రజాస్వామ్యంలో చరిత్రాత్మక అడుగుగా నిలిచింది. ఈ సవరణతో ఆర్టికల్ 338బి కింద ఎన్‌సిబిసి ఒక స్వతంత్ర రాజ్యాంగ సంస్థగా రూపుదిద్దుకుంది. ఈ వివరాలను విశ్లేషించుకుంటే ఇప్పుడు బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలు ఎదుగుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ అరవై ఏళ్ల పాటు వారిని ఓటు బ్యాంక్ రాజకీయాల కోసం తొక్కిపెట్టింది.

## ఆదర్శ పాఠశాలను సందర్శించిన ఎంపీడీవో అర్జునరావు



**మక్కువ, (రాజధాని వార్తలు):** మండలంలో ములక్కాయ వలస గ్రామంలో గల ఆదర్శ పాఠశాలను లక్ష్మీవారం నాడు శ్రీ జిల్లా కలెక్టర్ పార్వతీపురం వారి ఆదేశాల మేరకు ఎంపీడీవో అర్జునరావు తనిఖీ చేశారు. దీనిలో భాగంగా మధ్యాహ్న భోజనం నాణ్యత ప్రమాణాలు ఎలా ఉన్నాయని మెనూ ప్రకారంగా భోజనం పెడుతున్నారా లేదా అని పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి సహపంతి భోజనం చేశారు. పాఠశాల రికార్డులను పరిశీలించారు. అలాగే వాష్ రూమ్స్ ఎలా ఉన్నాయి, వంట గదులు శుభ్రంగా ఉన్నాయా లేదా అని పరిశీలించారు. ఇంకా మెరుగుగా పారిశుధ్యంపై దృష్టి పెట్టేందుకు కొన్ని సూచనలు తెలియజేశారు. విద్యార్థుల యొక్క ప్రగతి ఏ విధంగా ఉంది అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఇంటి తరువాత స్కూల్లోనే గడిపే సమయం ఎక్కువ కాబట్టి వారికి మంచి క్రమశిక్షణతో పాటు మంచి నడవడికతో కూడిన నాణ్యమైన విద్యను వారికి అందించే గురుతర బాధ్యత గురువులదే అని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. అలాగే పిల్లలు యొక్క ఆరోగ్య విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని స్కూలుకు సంబంధించి ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకు రావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో ఎన్ సూర్యనారాయణ మరియు స్కూల్ ప్రిన్సిపాల్ వారి సిబ్బంది పాల్గొన్నారు.

## భీమేశ్వరాలయంలో హైకోర్టు న్యాయమూర్తి కుటుంబం పూజలు



**సామర్లకోట, (రాజధాని వార్తలు):** పంచారామ క్షేత్రం అయిన సామర్లకోట కుమార రామ భీమేశ్వర స్వామిని గురువారం ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి మల్లికార్జునరావు కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలను నిర్వహించారు. స్వామివారి అమ్మవారి దర్శనం అనంతరం ఆలయ నంది మండపంలో వేద పండితులు న్యాయమూర్తి మల్లికార్జున కుటుంబ సభ్యులకు వేద ఆశీర్వాదం అందజేశారు. ఈ సందర్భంగా ఈవో బళ్ల నీలకంఠం స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు. ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కంటే జగదీష్, సామర్లకోట సీఐ కృష్ణ భగవాన్, వేద పండితులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ సాగర దుర్గా అమ్మవారి ప్రథమ వార్షికోత్సవంలో పాల్గొన్న సిరిసహస్ర





**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** భీమిలి నియోజకవర్గం, పద్మనాభం మండలంలోని మద్ది గ్రామంలో ప్రతి సంవత్సరం లాగే నిర్వహించే శ్రీశ్రీ శ్రీ సాగర దుర్గా అమ్మవారి ప్రథమ వార్షికోత్సవం కన్నుల పండుగగా జరిపించారు ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానం మేరకు చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరి సహస్ర గురువారం ముఖ్య అతిథిగా పాల్గొని శ్రీ శ్రీ శ్రీ సాగర దుర్గా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా ఆలయ కమిటీ పెద్దలు సిరి సహస్రకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం శ్రీశ్రీ శ్రీ సాగర దుర్గా అమ్మవారి పీఠం నకు వచ్చిన శ్రీ పరమాత్మ నంద గిరి స్వామి, శ్రీ శ్రావణ చైతన్య నంద స్వామీజీల అశ్వీర్వాదం పొందారు. సిరి సహస్ర అంటే సేవా కార్యక్రమాలు కాదు ఆధ్యాత్మిక కార్యక్రమాలను కూడా ముందు నిలబడతానని నిరూపించుకున్నారు. అక్కడ నిర్వహించిన అన్నప్రసాదం కార్యక్రమంలో పాల్గొని భక్తులకు స్వయంగా ప్రసాదం వితరణ గావించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ కార్తీక మాసంలో శ్రీ శ్రీ శ్రీ సాగర దుర్గా అమ్మవారు వార్షికోత్సవం చేయడం చాలా సంతోషకరంగా ఉందని అన్నారు. సాగర దుర్గా అమ్మవారు కరుణా కటాక్షాలు గ్రామ ప్రజలందరిపై ఉండాలని ఆమె ప్రార్థించారు. సాగర దుర్గా అమ్మ వారు మహిమ గల తల్లి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పద్మనాభం ఎం.పీ.పి. కంటుభుక్త రాంబాబు, మద్ది సర్పంచ్ బుగత సత్యనా రాయణ, ఆనందపురం మండల పార్టీ ప్రతినిధి మరియు వై యస్సార్ సీపీ సీనియర్ నాయకులు మజ్జి వెంకట రావు, స్థానిక ముఖ్య నాయకులు, చిన్న శ్రీను సోల్జర్స్ సభ్యులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల అప్రత్తంగా ఉండండి



**సామర్లకోట, (రాజధాని వార్తలు):** సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సిఐ ఎ కృష్ణ భగవాన్ అన్నారు. సామర్లకోట మండలం దోమాడపాకలు గ్రామంలో గురువారం రాత్రి సిఐ కృష్ణ భగవాన్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామ ప్రజలతో మాట్లాడుతూ ఇటీవల కాలంలో సైబర్ నేరాలు విపరీతమవుతున్నందున ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు. బ్యాంకు ఖాతా నంబర్లు, ఏటిఎం పిన్ నంబర్లు ఎవరికీ ఇవ్వకుండా జాగ్రత్త పడాలన్నారు. సులభంగా డబ్బులు సంపాదిస్తారని యూట్యూబ్‌లో వచ్చే లింకులను నమ్మవద్దన్నారు. ఇంకా యువత చెడు మార్గాల్లో వెళ్లకుండా మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామ నాయకులు, యువకులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన





**సామర్లకోట, (రాజధాని వార్తలు):** సామర్లకోట పిఠాపురం రోడ్డులో గల ఆంధ్ర జూబ్లీ బాప్టిస్ట్ చర్చిలో గురువారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. పిఠాపురం సిఎంసి ఆసుపత్రి సహకారంతో స్థానిక ఆంధ్ర జూబ్లీ బాప్టిస్ట్ చర్చి ఆధ్వర్యంలో గురువారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని సంఘ కాపరి రెవ. బివి రాజు, సంఘ అధ్యక్షులు బీఎస్ వందనంలు ప్రారంభించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో సుమారు 150 మందికి సీఎంసీ వైద్యులు డాక్టర్ వై.అమృత్ లాల్ కంటి వైద్య పరీక్షలను నిర్వహించారు. వైద్య శిబిరంలో కంటికి సంబంధించిన అన్ని వ్యాధులకు పరీక్షలు నిర్వహించారు. దీనిలో ఆపరేషన్‌లకు 16 మందిని ఎంపిక చేయగా వారికి ఉచితంగా ఆపరేషన్ నిర్వహించనున్నట్టు డాక్టర్ అమృత్ లాల్ చెప్పారు. ఇద్దరకు కళ్ళజోళ్లను ఉచితంగా అందించనున్నట్టు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో సీఎంసీ ఆసుపత్రి సిబ్బంది శ్రీవాసరావు, నాగమణి సేవలు అందించగా, ఆంధ్ర జూబ్లీ బాప్టిస్ట్ సంఘ నాయకులు టి.సూర్యారావు, పిట్టా సత్యనారా యణ, ఐఈ జీవన్ కుమార్, బి.జాన్ బాబు, రెవరెం డ్ వి.జాన్, టి.రజనీ కాంత్ ఎ.రాధాకృష్ణ, డేవిడ్ రాజు, ఎ వీర్రాజు, అందుగుల రాధాకృష్ణ, పచ్చాకుల లోవరాజు, యువత టి అమర్ కిరణ్, దుర్గాడ ప్రిన్స్, సంఘ సభ్యులు పాల్గొని సేవలనందించారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల సేవలు వినియోగించుకోండి



**సామర్లకోట, (రాజధాని వార్తలు):** ఈనెల 8వ తేదీ నుంచి సామర్లకోట మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినందున రైతులు ఈ కేంద్రాలను సద్వినియోగం చేసుకో వాలని మండల వ్యవసాయ అధికారి వి మురళీధర్ అన్నారు. గురువారం సామర్లకోట మండలంలో కళ్ళాల్లో రైతుల దాన్యాన్ని ఆయన సిబ్బందితో కలిసి తేమ శాతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ 2025 –26 కు సంబంధించి ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలను అనుసరించి ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు జరుగతుందన్నారు. ఈ నెల 8వ తేదీన సామర్లకోట మండలంలోని అన్ని గ్రామాలలోను ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రైతులు వారు పండించిన పంటను నష్టపోకుండా ప్రభుత్వం నిర్ధేశించిన గిట్టుబాటు ధరలకు అమ్ముకొని లాభాలు పొందాలన్నారు. సోసైటిల పర్యవేక్షణలో రైతు సేవా కేంద్రం సిబ్బంది అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తున్నందున వాటిని రైతులు వినియోగించుకోవాలన్నారు. సాధారణ రకం దాన్యం 100 కేజీల బస్తాకు రూ. 2,369లు, ఏ గ్రేడ్ రకం 100 కిలోలకు రూ. 2389లు, 75 కేజీలు సాధారణ రకానికి రూ. 1,777 రూపాయలు, ఏ గ్రేడ్ రకం 75 కిలోలకు రూ. 1,792 రూపాయలకు రైతు సేవా కేంద్రాలు కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. ఈ పంట నమోదు చేసుకున్న రైతులు వద్ద నుండి మాత్రమే ధాన్యమును కొనుగోలు చేసుకునే అవకాశం ఉందన్నారు. తేమ శాతం 17 శాతం నిర్ధిష్టంగా ఉండాలని రైతులకు మండల వ్యవసాయాధికారి మురళీధర్ తెలిపారు.

## ఘనంగా క్రీడా దినోత్సవ వేడుకలు

### - రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు సత్కారం




**సామర్లకోట, (రాజధాని వార్తలు):** సామర్లకోట ప్రతిభ విద్యానికేతన్ పాఠశాలలో గురువారం "టైనీ ట్రయంప్స్ ఒలింపిక్స్" పేరిట క్రీడా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ ఎస్.వి.వి.జి.ప్రకాష్, డైరెక్టర్ సుధారాణి ప్రకాష్‌లు క్రీడాజ్యోతిని వెలిగించి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా అతిథులకు పాఠశాల హౌస్‌ల విద్యార్థులు, బాండ్ ట్రూప్‌లు మార్చ్‌పాస్ట్ ద్వారా గౌరవ వందనం సమర్పించారు. కార్యక్రమంలో ఇటీవల స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడల్లో రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులు మంచాల గగనవర్ష, నురుకుర్తి వైష్ణవి – 10వ తరగతి (హ్యాండ్ బాల్) మట్టపల్లి దేవీ జాహ్నవి – 9వ తరగతి (చెస్) ధర్మవరపు దేవి –7వ తరగతి (హ్యాండ్ బాల్) బొగ్గుల చందు కార్తీక్ – 7వ తరగతి శెట్టిబత్తుల అమృత వైష్ణవి – 7వ తరగతి (హ్యాండ్బాల్)లకు ప్రత్యేక బహుమతులు అందజేసి ఘనంగా సత్కరించారు. పాఠశాల క్రీడల సెక్రటరీ లంక చోళ బద్రినారాయణ విద్యార్థులచే క్రీడా ప్రతిజ్ఞ చేయించగా, వ్యాయామ ఉపాధ్యాయులు మురళీకృష్ణ మరియు సాయిలక్ష్మి పర్యవేక్షణలో క్రీడా కార్యక్రమాలు ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ టి. సునీత, వైస్ ప్రిన్సిపాల్ పి. శ్రీ గౌరీ, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# 15 ఏళ్ల నుండి కెమెరా ముందే.. ఇంజక్షన్స్ రూమర్ పై క్లారిటీ!




ఫిలిం ఇండస్ట్రీలో మిల్కీ బ్యూటీగా పేరు సొంతం చేసుకుని అతి తక్కువ సమయంలోనే స్టార్ స్టేటస్ దక్కించుకుంది తమన్నా భాటియా. శ్రీ అనే సినిమాతో సినీ ఇండస్ట్రీలోకి అడుగు పెట్టిన ఈమె.. హ్యాపీడేస్ సినిమాతో భారీ పాపులారిటీ సొంతం చేసుకుంది. ప్రభాస్, రామ్ చరణ్, అల్లు అర్జున్, నాగచైతన్య వంటి హీరోలతో కలిసి నటించడమే కాకుండా చిరంజీవి వంటి సీనియర్ హీరోలతో కూడా నటించి ప్రేక్షకులను మెప్పించింది. ముఖ్యంగా రెండు తరాల హీరోలతో స్క్రీన్ పంచుకున్న హీరోయిన్స్ జాబితాలో ఒకరిగా పేరు సొంతం చేసుకుంది తమన్నా. ఇదిలా ఉండగా సడన్గా బరువు పెరిగిపోయి మళ్లీ బరువు తగ్గడంతో ఈమెపై కొన్ని రకాల రూమర్స్ స్ప్రెడ్ అయిన విషయం తెలిసిందే. అందంగా, స్లిమ్ముగా కనిపించడం కోసం గత కొన్ని సంవత్సరాలుగా తమన్న ఇంజక్షన్ వాడుతోంది అంటూ పెద్ద ఎత్తున రూమర్స్ వైరల్ అయ్యాయి. దీనికి తోడు తన ప్రియుడు విజయ్ వర్మతో ప్రేమలో ఉన్నప్పుడు ఫిట్నెస్‌పై ఫోకస్ పెట్టని ఈమె... సడన్‌గా లవ్‌లో బ్రేకప్ అయిన తర్వాత మళ్లీ కెరియర్‌పై ఫోకస్ పెట్టడానికి జిమ్‌లో తెగ కష్టపడుతూ ఫిట్నెస్‌పై ఫోకస్ పెట్టింది అంటూ పెద్ద ఎత్తున వార్తలు వైరల్ చేస్తున్నారు. ఈ క్రమంలోనే తాజాగా తమన్నా స్పందిస్తూ రూమర్స్‌కి ఒక్క మాటతో చెక్ పెట్టింది. తాజాగా ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న తమన్నా మాట్లాడుతూ.." 15 ఏళ్ల నుండి నేను కెమెరా ముందే నటిస్తూ ఉన్నాను. నా లైఫ్‌లో ఎక్కువ భాగం కెమెరా ఉందే ఉన్నాను. ఈ విషయం అందరికీ తెలుసు. ఇందులో దాచడానికి కూడా ఏమీ లేదు. ముఖ్యంగా అప్పుడు ఎలా ఉన్నానో.. ఇప్పుడు కూడా అలాగే ఉన్నాను. మనిషి అన్నాక మార్పులు సహజం. ముఖ్యంగా ఆడవారిలో ప్రతి ఐదేళ్లకు ఒకసారి మార్పులు వస్తాయి. అటు కోవిడ్ సమయంలో కూడా శారీరకంగా నేను దెబ్బ తిన్నాను. అప్పుడే వెయిట్ లాస్ కోసం ఎంతో కష్ట పడ్డాను" అంటూ తెలిపి ఇంజక్షన్స్ తీసుకుంది అంటూ వస్తున్న వార్తలపై ఒక్కసారిగా క్లారిటీ ఇచ్చింది ఈ ముద్దు గుమ్మ. ఏది ఏమైనా తనపై వచ్చిన రూమర్స్‌కి గట్టి కౌంటర్ ఇచ్చిందని చెప్పవచ్చు. తమన్నా విషయానికి వస్తే.. ప్రస్తుతం ఒకవైపు స్పెషల్ సాంగ్స్ చేస్తూనే.. మరొకవైపు ఫిమేల్ ఓరియంటెడ్ చిత్రాలు చేస్తూ ప్రేక్షకులను అలరిస్తోంది. ప్రస్తుతం ఈమె నటిస్తున్న చిత్రాల విషయానికి వస్తే.. హిందీలో ఓ రోమియో, రేంజర్, రాగిణి ఎంఎంఎస్ 3, వివాన్ వంటి చిత్రాలతో పాటు విశాల్, సుందర్ సీ కాంబోలో వస్తున్న ఒక సినిమాలో నటించబోతోంది. మొత్తానికి అయితే తమన్నా వరుస చిత్రాలతో బిజీగా మారిపోయిందని చెప్పవచ్చు.

# మా దగ్గర అలా కాదు.. తెలుగు ఆడియెన్స్‌పై దుల్కర్ కామెంట్స్



దుల్కర్ సల్మాన్.. ఈ పేరుకు పాన్ ఇండియా స్థాయిలో పెద్ద ఫాలోయింగ్ ఉంది. ముఖ్యంగా 'మహానటి', 'సీతారామం' లాంటి క్లాసిక్స్ తర్వాత తెలుగు ప్రేక్షకుల గుండెల్లో ఆయనకు ప్రత్యేక స్థానం ఏర్పడింది. ప్రస్తుతం రానా దగ్గుబాటితో కలిసి తన కొత్త సినిమా 'కాంత' ప్రమోషన్లలో బిజీగా ఉన్న దుల్కర్, ఈ క్రమంలో తెలుగు ప్రేక్షకుల గురించి కొన్ని ఆసక్తికరమైన, లోతైన కామెంట్స్ చేశాడు. మలయాళం, తమిళ్, హిందీ, తెలుగు.. ఇలా పలు భాషల్లో పనిచేసిన అనుభవంతో, ఒక్కో ఇండస్ట్రీ ఆడియెన్స్ ప్రవర్తించే తీరుపై తనకు స్పష్టమైన అవగాహన ఉందని దుల్కర్ అన్నాడు. ముఖ్యంగా, ఒక నటుడు కొంత గ్యాప్ తీసుకున్నప్పుడు ప్రేక్షకులు ఎలా రియాక్ట్ అవుతారు అనే విషయంలో ఆయన ఒక పెద్ద విషయాన్ని బయట పెట్టాడు. తన సొంత ఇండస్ట్రీతో పోలుస్తూ తెలుగు ఆడియెన్స్ గురించి ఆయన చెప్పిన మాటలు ఇప్పుడు వైరల్ అవుతున్నాయి. అసలు విషయం ఏమిటంటే, దుల్కర్ తన సొంత పరిశ్రమ అయిన మలయాళం గురించి మాట్లాడుతూ, "మా దగ్గర ఒక హీరో రెండు, మూడేళ్లు సినిమాలు చేయకపోతే ప్రేక్షకులు దాదాపు వాళ్లను మర్చిపోతారు. అక్కడ పరిస్థితి చాలా భిన్నంగా ఉంటుంది" అని అన్నారు. "తెలుగులో మాత్రం పరిస్థితి పూర్తిగా వేరు. ఇక్కడి ప్రేక్షకులు చాలా స్పెషల్" అంటూ దుల్కర్ తెలుగు ఫ్యాన్స్‌పై ప్రశంసలు కురిపించాడు. ఇక్కడ ఒక హీరో కొంతకాలం కనిపించకపోతే, 'ఎక్కడున్నావ్? ఎందుకు సినిమాలు చేయట్లేదు?' అని ప్రేమతో నిలదీస్తారు. రానా విషయంలోనే నేను ఇది గమనించాను. తమ హీరోలను మిస్ అవుతారు, వాళ్లు మళ్లీ వచ్చి సక్సెస్ అవ్వాలని, కొత్త విషయాలు ట్రై చేయాలని మన స్ఫూర్తిగా కోరుకుంటారు.. అని దుల్కర్ చెప్పాడు. నిజానికి, 'ఓకే బంగారం' సినిమా ఆఫర్ వచ్చినప్పుడు, తనకు తెలుగు రాదని, సినిమాను పాడు చేస్తానేమోనని భయపడి వద్దని చెప్పినట్లు దుల్కర్ గుర్తుచేసుకున్నాడు. అలాంటిది, ఈ రోజు తెలుగు ప్రేక్షకులు తనను ఇంతలా ఓన్ చేసుకోవడం ఒక బ్లెస్సింగ్ అని ఆయన ఫీల్ అవుతున్నాడు. 'కాంత' లాంటి ఒక కొత్త తరహా సినిమా చేయడానికి కూడా ఈ ప్రేక్షకులు ఇచ్చే ధైర్యమే కారణం కావచ్చు. ఏదేమైనా, ఒక స్టార్ హీరో, అందులోనూ మరో ఇండస్ట్రీకి చెందిన నటుడు, తన సొంత ప్రేక్షకులతో పోల్చి మరీ తెలుగు ఆడియెన్స్ గొప్పతనం గురించి ఇంత ఓపెన్‌గా మాట్లాడటం చాలా అరుదు. ఇక కాంత సినిమాతో దుల్కర్ ఏ రేంజ్‌లో మెప్పిస్తాడో చూడాలి.

# తెలుసు కదా.. వాళ్ల రియాక్షన్ ఏంటో..?



సిద్ధు జొన్నలగడ్డ హీరోగా నీరజ కోన డైరెక్షన్‌లో తెరకెక్కిన సినిమా తెలుసు కదా. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మించిన ఈ సినిమాలో సిద్ధు జొన్నలగడ్డ సరసన శ్రీనిధి శెట్టి, రాశి ఖన్నా హీరోయిన్స్‌గా నటించారు. ఐతే ఈ సినిమా థియేట్రికల్ రిలీజ్‌లో మిశ్రమ స్పందన తెచ్చుకుంది. సినిమాతో మహిళా దర్శకురాలు నీరజ కోన చేసిన అటెంప్ట్ బాగానే ఉన్నా కూడా ఎందుకో ఆడియన్స్‌ని అంతగా మెప్పించలేకపోయింది. అందుకే కొంతమంది సినిమా చూసి థమ్స్ అప్ అంటే మరికొంత మంది థమ్స్ డౌన్ ఇచ్చారు. ఐతే థియేట్రికల్ రన్ సోసోగానే ముగించిన ఈ సినిమా లేటెస్ట్‌గా నేటి నుంచి ఓటీటీలో అందుబాటులో ఉంటుంది. తెలుసు కదా సినిమా నెట్ ఫ్లిక్స్ ఫ్యాన్సీ ప్రైజ్ కే కొనేసింది. ఈ సినిమా డిజిటల్ రిలీజ్ నేడు అయ్యింది. ఐతే థియేట్రికల్ రన్‌లో ప్రేక్షకులను అంతగా మెప్పించలేని ఈ సినిమా ఓటీటీ ఆడియన్స్‌కి అయినా నచ్చుతుందా లేదా అన్న డిస్కషన్ మొదలైంది. సిద్ధు జొన్నలగడ్డ మాత్రం సినిమాలో తన క్యారెక్టరైజేషన్‌తో మెప్పించాడు. రిజల్ట్ ఎలా ఉన్నా కూడా ఇచ్చిన పాత్రకు 100 శాతం న్యాయం చేసి అదరగొట్టాడు సిద్ధు. అటు శ్రీనిధి శెట్టి, రాశి ఖన్నా కూడా తన రోల్స్‌కి న్యాయం చేశారు. శ్రీనిధి ఈ సినిమాలో తన గ్లామర్ తో ఆకట్టుకుంది. రాశి ఖన్నా కూడా ఇంప్రెస్ చేసింది. ఐతే ఈమధ్య కొన్ని సినిమాలు థియేట్రికల్ రన్‌లో డిజప్పాయింట్ చేసినా ఓటీటీలో సూపర్ హిట్ అనిపించుకున్నాయి.

ఐతే తెలుసు కదా సినిమాకు ఆ స్కోప్ ఉందని కొందరు అంటున్నారు. అందుకే ఓటీటీ రిలీజ్ టైంలో ఈ సినిమా దర్శక నిర్మాతలు ఆసక్తిగా ఉన్నారు. తెలుసు కదా డిజిటల్ స్ట్రీమింగ్ స్టార్ట్ అయ్యింది. మరి సిద్ధు చేసిన ఆ అటెంప్ట్ ఓటీటీ లవర్స్‌ని ఎంతమేరకు మెప్పించింది అన్నది మరికొద్ది రోజుల్లో తెలుస్తుంది. థియేట్రికల్ వెర్షన్ లా కలెక్షన్స్ హడావిడి ఏమి ఉండదు కానీ సినిమా థియేటర్ లో మిస్సై.. ఓటీటీలో చూసి నచ్చితే మాత్రం సోషల్ మీడియాలో అదే ఎక్స్‌లో మాత్రం ఒక రేంజ్‌లో డిస్కషన్ జరుగుతుంది. అది జరగాలంటే వాళ్లకి సినిమా నచ్చాలి. సో మొత్తానికి ఓటీటీ రిలీజ్‌లో ఆడియన్స్ రియాక్షన్ కోసం తెలుసు కదా మేకర్స్ ఎదురుచూస్తున్నారు. బిజినెస్ పరంగా తెలుసు కదా కొంత మేరకు ప్రాఫిటబుల్ అనిపించినా కమర్షియల్ అనేది థియేట్రికల్ కలెక్షన్స్‌ని బట్టి అనుకుంటారు కాబట్టి ఓటీటీ టాక్ మీద ఈ సినిమా అసలు రిజల్ట్ ఏంటన్నది ఆధారపడి ఉంటుంది.

# బైకర్ ప్రెట్టీ బేబీ సాంగ్.. శర్వా స్టైలిష్ డాన్స్ ట్రీట్..!




ఈ సినిమా నుంచి ఆమధ్య వచ్చిన టీజర్ అంచనాలు పెంచగా లేటెస్ట్ గా బైకర్ నుంచి ప్రెట్టీ బేబీ సాంగ్ రిలీజైంది. జిబ్రాన్ మ్యూజిక్ అందిస్తున్న ఈ సినిమాలోని ఈ సాంగ్ ఇంప్రెస్ చేసింది. %దీఎ: ఝఎవంష్త దీశీ(ఎబ ఎ 14 చీశీజ 2025 9:46ూవీ ూష్ఠుతీవ%: శర్వానంద్ హీరోగా అభిలాష్ డైరెక్షన్ లో తెరకెక్కుతున్న సినిమా బైకర్. యువి క్రియేషన్స్ బ్యానర్ లో తెరకెక్కుతున్న ఈ సినిమాలో శర్వానంద్ సరసన మాళవిక నాయర్ హీరోయిన్ గా నటిస్తుంది. టాలీవుడ్ లోనే కాదు ఇండియన్ స్క్రీన్ మీద తొలి బైక్ రేసింగ్ బ్యాక్ డ్రాప్ లో వస్తున్న సినిమా ఇదే అవ్వడంతో సినిమాపై ఆసక్తి పెరిగింది. ఈ సినిమా నుంచి ఆమధ్య వచ్చిన టీజర్ అంచనాలు పెంచగా లేటెస్ట్ గా బైకర్ నుంచి ప్రెట్టీ బేబీ సాంగ్ రిలీజైంది. జిబ్రాన్ మ్యూజిక్ అందిస్తున్న ఈ సినిమాలోని ఈ సాంగ్ ఇంప్రెస్ చేసింది. %ూశ్రీంశీ =ముఎ% – రెండేళ్ల తర్వాత మెగా హీరో ఆ డైరెక్టర్ కు ఓకే చెప్పాడా? జిబ్రాన్ మ్యూజిక్ కి శర్వా స్టెప్పులు. శర్వానంద్ ఈ సాంగ్ లో స్టైలిష్ డ్యాన్స్ తో అదరగొట్టాడు. ఫ్యాన్స్ అండ్ ఆడియన్స్ కి అన్ని విభాగాల్లో తమ హీరో అదరగొట్టాలనే ఆలోచన ఉంటుంది. అందుకే సాంగ్స్ మీద ప్రత్యేకంగా డ్యాన్స్ మీద యువ హీరోలు స్పెషల్ ఫోకస్ చేస్తున్నారు. శర్వానంద్ ఇదివరకు కూడా డ్యాన్స్ బాగానే చేశాడు. కానీ ప్రెట్టీ బేబీ సాంగ్ లో డ్యాన్స్ మాత్రం చాలా స్పెషల్ గా అనిపిస్తుంది. జిబ్రాన్ మ్యూజిక్ అందించిన ఈ సాంగ్ కు కృష్ణ కాంత్ లిరిక్స్ అందించారు. %ూశ్రీంశీ =ముఎ% – 23 ఏళ్ల క్రితమే టాలీవుడ్ ఎంట్రీ..కానీ! ప్రెట్టీ బేబీ టైటిల్ లానే ఈ సాంగ్ కూడా ప్రెట్టీగా అనిపిస్తుంది. శర్వానంద్ తో మాళవిక నాయర్ కూడా తన లుక్స్ తో ఆకట్టుకుంది. సాంగ్ క్యాచీగా ఉండటంతో పాటు ఆడియన్స్ కి నచ్చేలా కంపోజింగ్ ఉంది. శర్వానంద్ బైకర్ నుంచి ప్రెట్టీ బేబీ ఫస్ట్ సాంగ్ గా రిలీజైంది. ఈ సినిమా డిసెంబర్ 6న రిలీజ్ కాబోతుంది. అందుకే మేకర్స్ సినిమా ప్రమోషన్స్ దూకుడు పెంచారు. బైకర్ లో ఇలాంటి సాంగ్ అంటే.. ఐతే బైకర్ రేసింగ్ బ్యాక్ డ్రాప్ లో వస్తున్న సినిమా.. అలాంటి సినిమాలో ఇలాంటి సాంగ్ ఏంటని కొందరు డౌట్ పడుతున్నారు. కానీ హీరోగా అన్ని ఎలా అయితే పర్ఫెక్ట్ ఫీస్ట్ ఇవ్వాలో సినిమాకు వచ్చిన ఆడియన్స్ కు డైరెక్టర్ గా అభిలాష్ అటు స్టోరీ, స్క్రీన్ లో బైక్ రేసింగ్ ఎక్స్ పీరియన్స్ తో ఆకట్టుకుంటూనే కాస్త ఉల్లాసంగా ఉండేందుకు ఇలా ప్రెట్టీ బేబీ సాంగ్ లాంటివి ప్లాన్ చేశారని తెలుస్తుంది. ఐతే శర్వా స్టైలిష్ లుక్స్ తో పాటు అతని డ్యాన్స్ కూడా ఆడియన్స్ ని ఇంప్రెస్ చేస్తుంది. %ూశ్రీంశీ =ముఎ% – రజినీ– కమల్ మూవీ.. ఆ డైరెక్టర్ ఓకేనా? కెరీర్ లో వరుస ఫ్లాపులతో చాలా కన్ ఫ్యూజన్ లో ఉన్న శర్వానంద్ ఈసారి చాలా పకడ్బందీ ప్లానింగ్ తోనే వస్తున్నాడని అనిపిస్తుంది. బైకర్ డిసెంబర్ లో వస్తుంటే నెక్స్ట్ నారి నారి నడుమ మురారి

# కార్యకర్తల రుణం తీర్చుకుంటాం

**- వైసీపీ హయాంలో ప్రధానంగా నరకం అనుభవించింది సర్వేపల్లి కేడరే - అక్రమ కేసులు, అరాచకాలు, దోపిడీని ఎదుర్కొని వీరోచితంగా పోరాడారు - వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేస్తాం - అధికారంలో ఉన్నప్పుడు అడ్డంగా తినింది అరగక రోడ్లపైకి వచ్చి నోరు పారేసుకుంటున్న వైసీపీ నేతలకు ప్రజలే బుద్ధి చెబుతారు - వెంకటాచలం మండలం చెముడుగుంటలోని శ్రీడ్స్ కళ్యాణమండపంలో పండగలా సాగిన మండల, క్లస్టర్, యూనిట్, గ్రామ, బూత్ కమిటీల ప్రమాణస్వీకారోత్సవంలో సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి - మొదట తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరణ..అనంతరం నందమూరి తారక రామారావు విగ్రహానికి నివాళి - అన్ని కమిటీలతో ప్రమాణస్వీకారం చేయించిన సోమిరెడ్డి - మీడియాతో సోమిరెడ్డి కామెంట్స్**







**నెల్లూరు, (రాజధాని వార్తలు):** ఐదు మండలాల ప్రధాన కమిటీలతో పాటు అనుబంధ సంఘాల కమిటీలు, క్లస్టర్, యూనిట్, గ్రామ కమిటీల ప్రమాణ స్వీకారోత్సవం పండగలా సాగింది. ఎంతో ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్న సర్వేపల్లి టీడీపీ కేడర్ కు ధన్యవాదములు. వైసీపీ ఐదేళ్ల పాలనలో మిగిలిన నియోజకవర్గాలతో పోలిస్తే నరకం అనుభవించింది సర్వేపల్లి నాయకులు, కార్యకర్తలే. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో అక్రమాలు, అన్యాయాలు జరిగాయి..ఇక్కడ మాత్రం కిరాతకాలు, అరాచకాలు, దోపిడీ జరిగాయి..మాపై దుర్మార్గమైన భాషను ప్రయోగించారు. రీసర్వే పేరుతో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరుల భూముల రికార్డులు మార్చేశారు. వందల ఎకరాల ప్రభుత్వ భూములను ఇన్ కం ట్యాక్స్ కట్టే వారి పేర్ల మీద రాసేసుకున్నారు. ఒకటి కాదు..రెండు కాదు..లెక్కకు మించి పాపాలు చేశారు. అమాయకులపై అక్రమ కేసులు బనాయించి జైళ్లకు పంపించారు..పోలీసుస్టేషన్లలో చిత్రహింసలు పెట్టించారు. పొలాల్లో పనిచేసుకుంటున్న వారి బైకుల్లో కర్ణాటక మద్యం సీసాలు పెట్టి అన్యాయంగా జైళ్లకు పంపించారు. ఇన్ని అరాచకాలను ధైర్యంగా ఎదుర్కొని నిలిచారు...చరిత్రలో నిలిచిపోయే విజయం అందించారు. చంద్రబాబు నాయుడు నాలుగో సారి సీఎం కావాలి, రాష్ట్రాభివృద్ధి మళ్లీ గాడిలో పడాలని, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలని లక్ష్యంతో పోరాడారు. సర్వేపల్లి నియోజకవర్గ కేడర్‌కు పార్టీతో పాటు నేనూ రుణపడి వున్నా. వైసీపీ నాయకులు చెప్పిందల్లా చేసిన ముగ్గురు తహసీల్దార్లతో పాటు సీఐలు, ఎస్సైలు, పలువురు రెవెన్యూ ఉద్యోగులు సస్పెన్షన్ కు గురయ్యారు. ఇన్ని పాపాలు చేసి శాపాలు అనుభవిస్తూ సిగ్గులేకుండా ఇప్పటికీ మాపై నోరుపారేసు కుంటున్నారు. చంద్రబాబు నాయుడుని చరిత్రహీనుడని కాకాణి విమర్శించడం విడ్డూరంగా ఉంది. 16 నెలలు జైలుజీవితం గడిపివచ్చిన జగన్మోహన్ రెడ్డికి సంబంధించిన సీబీఐ కేసుల విచారణ ప్రారంభం కాబోతోంది..ఇలాంటి వ్యక్తి చరిత్ర సృష్టించాడా. 204 రోజులు చింతామణిలో కాపురం చేసొచ్చిన పెద్దమనిషి మా నాయకుడు చంద్రబాబు నాయుడు గురించి మాట్లాడటమా. మెడికల్ కళాశాలల విషయంలో వైసీపీ బ్యాచ్ చేస్తున్న దుష్ప్రచారానికి వైద్యఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ క్లారిటీగా సమాదానం ఇచ్చారు. ఐదేళ్లు అధికారాన్ని అడ్డుపెట్టుకుని అడ్డంగా తిన్నదంతా అరగక రోడ్లపైకి వచ్చి నోరు పారేసుకుంటున్నారు. కాకాణి 2016లో నాకు విదేశాల్లో వెయ్యి కోట్ల ఆస్తులన్నాడు...తొమ్మిదేళ్లు గడిచినా ఆ ఆస్తులు ఎక్కడున్నాయో ఇప్పటికీ చూపించడు. ఇప్పుడు రోజూ వంద కోట్లు అంటాడు.. మళ్లీ ఆయనే నెలకు రూ.10 కోట్లు అంటాడు. దొంగ సాక్షిలో ఈ అబద్ధాలతో ఘోరమైన భాషతో రాతలు రాయిస్తాడు. ఇలాంటి వారి ఒత్తిళ్లన్నీ తట్టుకుని నిలబడిన సర్వేపల్లి నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు హీరోలు. ప్రతి కార్యకర్త రుణం తీర్చుకుంటూ ముందుకు సాగుతాం. ప్రస్తుతానికి మూడు రాష్ట్ర స్థాయి కార్పొరేషన్ల డైరెక్టర్ల పదవులు సర్వేపల్లికి వచ్చాయి... నియోజవర్గ, మండల స్థాయిలోని పదవులన్నీ భర్తీ చేసుకుంటు న్నాం. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్‌లు, ఎంపీటీసీ, జెడ్పీటీసీలన్నింటిలో ఘన విజయం సాధిస్తాం.

# "కాకాణి పూజితమ్మ చేతులు మీదుగా చిన్నారులకు స్కూల్ బ్యాగుల పంపిణీ"









**నెల్లూరు, (రాజధాని వార్తలు):** సర్వేపల్లి నియోజకవర్గం ముత్తుకూరు మండలం, నారికేళ్లపల్లి గ్రామంలో మాజీ మంత్రివర్యులు కాకాణి గోవర్ధన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వసంత్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో యువ నాయకుడు హేమంత్ రెడ్డి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని, పిల్లలకు స్కూల్ బ్యాగులు పంపిణీ చేసిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ కాకాణి పూజిత. కాకాణి పూజితమ్మకు ఘన స్వాగతం పలికిన నారికేళ్లపల్లి గ్రామస్తులు. ఎనలేని ప్రేమాభిమానాలు చూపే సర్వేపల్లి ప్రజాల్లాంటి కుటుంబ సభ్యులను సంపాదించుకోగలగడం మా అదృష్టం.

హంగు ఆర్భాటాలకు దూరంగా సాధారణ జీవితాన్ని గడిపే వ్యక్తి మన గోవర్ధన్ రెడ్డి. గోవర్ధన్ రెడ్డి తన సొంత కుటుంబం కంటే సర్వేపల్లి ప్రజలకు ఇచ్చే ప్రాధాన్యత చాలా గొప్పది. సర్వేపల్లి ప్రజలు ప్రత్యేకించి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మా సొంత కుటుంబ సభ్యుల్లాంటి వారు అనడానికి ఎటువంటి సందేహం లేదు. సొంత ప్రయోజనాల కంటే, ప్రజాప్రయోజనాలే ముఖ్యంగా భావించి పనిచేసే నాయకుడు మన గోవర్ధన్ రెడ్డి. నాన్న మాకు ఇచ్చిన ఆస్తి సర్వేపల్లి నియో జకవర్గ ప్రజల ఆదరాభిమానాలు. జగనన్న పిల్లల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి ఎటువంటి ఇబ్బంది లేకుండా చూసుకున్నారు. నాడు నేడు పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలలో మార్పు తీసుకుని వచ్చారు. జగనన్న విద్యా కానుక, జగనన్న గోరుముద్ద అందించి, పిల్లలకు అండగా నిలిచారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గోవర్ధన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా సర్వేపల్లి నియోజకవర్గంలోని ప్రతి మండలంలో ప్రతి గ్రామంలో సేవా కార్యక్రమాలు రక్త దానాలు చేసి ఒక పండుగ వాతావరణాన్ని తలపించారు. మా నాన్న గోవర్ధన్ రెడ్డి పుట్టినరోజును పురస్కరించుకొని, పిల్లలకు అండగా నిలవాలనే ఉద్దేశ్యంతో సొంత ఖర్చులతో సేవా కార్యక్రమాలు చేపట్టిన హేమంత్ రెడ్డి కి అభినందనలు. నన్ను ఆహ్వానించిన మండల కన్వీనర్ మెట్టా విష్ణువర్ధన్ రెడ్డి కి, నారికెళ్లపల్లి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వసంత్ కుమార్ రెడ్డి కి హృదయపూర్వక కృతజ్ఞతలు.

# ప్రజలకు విపిఆర్ నేత్ర అద్వితీయ సేవలు

**- ప్రారంభించిన నాటి నుంచి 12వ తేదీ వరకు 1599 మందికి కంటి పరీక్షలు - 63 శాతం మందికి కంటి అద్దాల అందజేత - వందలాది మంది ప్రజల కంటిచూపులు మెరుగు పరుస్తున్న విపిఆర్ నేత్ర - రోజుకో పంచాయతీ చొప్పున ప్రజలకు సేవలు**









**నెల్లూరు, (రాజధాని వార్తలు):** పేద ప్రజల కంటిచూపు మెరుగుపరిచే విధంగా ఉన్నత ఆశయంతో నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రారంభించిన విపిఆర్ నేత్ర అద్వితీయ సేవలు అందిస్తుంది. ప్రజలకు కంటి పరీక్షలు చేసే విషయంలో అత్యంత కచితత్వంతో పరీక్షలు చేస్తూ ఉచితంగా కంటి అద్దాలు అందిస్తూ వారి చూపును మెరుగుపరుస్తోంది. నవంబర్ 3న నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దంపతుల చేతుల మీదుగా ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌తో కలిసి వరికుంటపాడు మండలం రామాపురంలో విపిఆర్ నేత్రను అట్టహాసంగా ప్రారంభించారు. ప్రారంభించిన నాటి నుంచి 12వ తేదీ వరకు(ఆదివారం మినహా) ఇప్పటి వరకు వరికుంటపాడు మండలంలోని 8 పంచాయతీల్లో కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ పంచాయతీల్లో దాదాపు 1599 మంది తమ చూపును పరీక్షించుకున్నారు. వారిలో 1000 మందికి అనగా 63 శాతం మందికి అద్దాలు అందించారు.

**నిర్విఘ్నంగా సేవలు**

విపిఆర్ నేత్ర సేవలు నిర్విఘ్నంగా కొనసాగుతున్నాయి. ఎక్కడ ఇలాంటి ఆటంకాలు లేకుండా సిబ్బంది ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహిస్తున్నారు స్థానిక నాయకులు నుంచి అలాగే ప్రజల నుంచి కూడా మద్దతు లభిస్తుండటతో సిబ్బంది అంతే ఉత్సాహంతో పనిచేస్తున్నారు.

వరికుంటపాడు మండలంలో మొత్తం 24 పం చాయతీలు ఉండగా ఎనిమిది పంచాయతీల్లో సేవలు అందిం చింది. మిగతా 16 పంచాయతీల్లో సేవలు అందించేందుకు సిద్ధమవుతోంది. నిర్విఘ్నంగా కొనసాగుతున్న ఈ సేవలకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. తమ చూపును మెరుగుపరిచే విపిఆర్ నేత్రను సాదరంగా ఆహ్వానిస్తున్నారు.

# పోలీసు పహారాలో.. పుట్టపర్తి



**పుట్టపర్తి (అనంతపురం), (రాజధాని వార్తలు):** పోలీసు పహారాలో పుట్టపర్తి కొనసాగుతోంది. సత్యసాయిబాబా శతజయంతి ఉత్సవాలకు దేశంలోని ప్రముఖులు హాజరవుతున్న నేపథ్యంలో పుట్టపర్తిలో పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈనెల 19న భారత ప్రధాని నరేంద్రమోదీ, 22, 23 తేదీల్లో రాష్ట్రపతి ద్రౌపదిముర్ము, ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ పుట్టపర్తికి రానున్నారు. ఈ నేపథ్యంలో జిల్లా పోలీసు యంత్రాంగం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. ఎస్పీ సతీష్ కుమార్ పర్యవేక్షణలో వారం రోజులుగా పట్టణంలో అణువణువు తనిఖీ చేస్తున్నారు. అత్యాధునిక కెమెరాలు, డ్రోన్లు, నైట్ విజన్ పరికరాలతో ద్వారా రాత్రిపూట నిఘా కొనసాగుతోంది. పట్టణంలోని ప్రధాన రహదారులు, ప్రవేశ ద్వారాలు, విమానాశ్రయం, హెలీప్యాడ్, ప్రశాంతినిలయం, సాయి కుల్వంత్ సభామండపం, హిల్‌వ్యూ స్టేడియం ప్రాంతాల్లో పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. గ్రేహౌండ్స్, స్పెషల్‌పార్టీ పోలీసులు, బాంబ్‌స్క్వాడ్, డాగ్‌స్క్వాడ్, సాయుధ బలగాలతో ప్రత్యేక నిఘా ఏర్పాట్లు జరుగుతున్నాయి. పట్టణంలోకి వచ్చే వాహనాలపై చెకింగ్ పాయింట్ల వద్ద తనిఖీలు నిర్వహిస్తున్నారు. ప్రధాన వీధులు, వీఐపీ మార్గాలపై పోలీసులు అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ గురువారం మాట్లాడుతూ వీవీఐపీల భద్రతను దృష్టిలో ఉంచుకుని పటిష్ట బందోబస్తు చర్యలను చేపడుతున్నామన్నారు. సత్యసాయి జయంతి వేడుకలను విజయవంతంగా నిర్వహించేందుకు పోలీసు శాఖ తరపున కృషి చేస్తున్నట్లు తెలిపారు.


# గిరిజనుల అభ్యున్నతిపై సోమిరెడ్డి స్పెషల్ ఫోకస్





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** పీ4లో భాగంగా సర్వేపల్లి నియోజకవర్గంలోని గిరిజన కాలనీలను దత్తత తీసుకున్న పామాయిల్ కంపెనీల ప్రతినిధులతో ప్రత్యేక సమీక్ష. నెల్లూరులోని ఆర్ అండ్ బీ అతిథి గృహంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి, డ్వామా పీడీ గంగాభవానీతో పాటు ఎంపీడీఓలతో కలిసి కంపెనీల ప్రతినిధులతో పలు అంశాలపై చర్చించిన సోమిరెడ్డి. మల్లికార్జునపురంలో 280 గిరిజన కుటుంబాలను దత్తత తీసుకున్న SEIL కంపెనీ అందించిన ప్రత్యేక కిట్ల గురించి చర్చ. SEIL కంపెనీ తరహాలో ప్రత్యేక ప్రణాళిక రూపొందించుకుని గిరిజనుల ఆర్థికాభివృద్ధికి కృషి చేయాలని పిలుపు. బ్రహ్మదేవం గిరిజన కాలనీలో జెమినీ కంపెనీ రూ.93 లక్షలతో పనులను ప్రారంభించిన నేపథ్యంలో మిగిలిన కంపెనీలు కూడా ప్రత్యేక కార్యాచరణతో ముందుకెళ్లాలని సూచన. పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న ముత్తుకూరు ప్రాంతంలో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణానికి సహకరించాలని. SEIL కంపెనీ సీఈఓ జన్మేజయ మహాపాత్ర, సీఎస్ఆర్ హెడ్ రఘురామ్‌ను కోరిన సోమిరెడ్డి.... సానుకూల స్పందన.

# డక్కిలి టిడిపి మండల అధ్యక్షులుగా పోలంరెడ్డి కోటీశ్వర్ రెడ్డి







**డక్కిలి, (రాజధాని వార్తలు):** తిరుపతి జిల్లా డక్కిలి మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా పోలంరెడ్డి కోటేశ్వర్ రెడ్డిని నియమించారు. టిడిపి అధిష్టానం ఆదేశాలతో వెంకటగిరి శాసన సభ్యులు కురుగొండ్ల రామకృష్ణ సహకారంతో పొలంరెడ్డి. కోటేశ్వర్ రెడ్డిని ఎన్నుకోవడం జరిగింది. పార్టీ ఆవిర్భావం నుండి వీరి తండ్రి దివంగత మాజీ ఎంపీపీ పోలంరెడ్డి. వెంకటరెడ్డి దాదాపు 35 సంవత్సరాలుగా డక్కిలి పార్టీ అధ్యక్షుడు బాధ్యతలు చేపట్టారు. కోటేశ్వర్ రెడ్డి సైతం గత 8 సంవత్సరాలుగా మండల పార్టీ అధ్యక్షులుగా ఉన్నారు. బుధవారం వెంకటగిరిలో జరిగిన కార్యక్రమంలో మండల పార్టీ బాధ్యతలు మరొక మారు చేపట్టారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు రాష్ట్ర కార్యదర్శి గంగోటి నాగేశ్వరరావు మరియు నియోజకవర్గంలోని ఆరు మండలాల పార్టీ నాయకులు కార్యకర్తలు, శ్రేణులు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సేవా కార్యక్రమాల్లో కృష్ణ చైతన్య డిగ్రీ కళాశాల ఎన్.ఎస్.ఎస్ విద్యార్థులు

**నెల్లూరు, (రాజధాని వార్తలు):** కృష్ణ చైతన్య డిగ్రీ కళాశాల విద్యార్థులు, వాలంటీర్లు ఎన్ఎస్ఎస్ జాతీయ సేవా పథకంలో భాగంగా నెల్లూరు జిల్లా..టి పి గూడూరు మండలం వరిగొండ గ్రామంలో ఈ నెల 5వ తేదీ నుంచి 12 వరకు వారం రోజులు పాటు ప్రత్యేక శిబిరాన్ని నిర్వహించడ మైనది. ఇందులో భాగంగా మొక్కలు నాటడం వాటి ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేయడం అలాగే ప్లాస్టిక్ వాడకం వలన జరిగే అనర్ధాలను గ్రామస్తులకు వివరించి ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కలిగించారు. పరిసరాల శుభ్రత గురించి ప్రజలకు వివరించి వైద్య శిబిరం నిర్వహించి గ్రామస్తులకు ఉచిత రక్త పరీక్షలు జరిపి మందులు పంపిణీ చేశారు. శిబిరం చివరి రోజున గ్రామస్తులకు నిత్యావసర వస్తువులు దుప్పట్లు పంపిణీ చేసి సేవా దృక్పథాన్ని చాటుకున్నారు. ప్రతి ఒక్కరూ విద్యార్థి దశ నుంచే సేవాభావం అలవర్చుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డీన్




సుధారాణి, ఎన్ఎస్ఎస్ పిఓ శ్రీహరి, షావలి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# విబిఆర్‌ని కలిసిన ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నేతలు





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** గవర్నమెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నెల్లూరు జిల్లా శాఖ నేతలు బుధవారం వేమిరెడ్డి విజయ భాస్కర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా విజయ భాస్కర్ రెడ్డికి ఆత్మీయ సత్కారం చేశారు. అసోసియేషన్ జిల్లా బాధ్యులు విజయ భాస్కర్ రెడ్డితో సమావేశం అయ్యారు. అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న కార్యక్రమాలను, ఎదుర్కొంటున్న పలు సమస్యలను నేతలు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. సానుకూలంగా స్పందించిన వేమిరెడ్డి ఆయా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బసిరెడ్డి సుధాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాంప్రసాద్, కోశాధికారి డి సురేష్ ఉపాధ్యక్షులు దినేష్ రెడ్డి నెల్లూరు సిటీ అధ్యక్షులు కిరణ్ కుమార్, రూరల్ అధ్యక్షులు శ్రీనివాసులు, రూరల్ కోశాధికారి సురేష్, సిటీ ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# నెల్లూరు జైల్లో మాజీ మంత్రి జోగి రమేష్ ఎమ్మెల్సీ తలశిల రఘురాంతో కలిసి పరామర్శించిన ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు సెంట్రల్ జైల్లో మాజీ మంత్రి జోగి రమేష్‌ని ఎమ్మెల్సీ తలశిల రఘురాంతో కలిసి, వైఎస్ఆర్సిపి నెల్లూరు సిటీ ఇంచార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ములఖత్ అయ్యారు. ఈ సందర్భంగా జోగి రమేష్‌ని కలిసి పలు విషయాలు మాట్లాడారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం చేస్తున్న దుర్మార్గాలకు.. ఆ పార్టీ నేతలు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఈ రాష్ట్రంలో అరాచక పాలన సాగిస్తూ నియంతృత్వ ధోరణిలో వ్యవహరిస్తుందని మండిపడ్డారు. వైఎస్ఆర్సిపి నాయకులపై అక్రమ కేసులు బనాయించి వారిని జైల్లో పెట్టి నిర్బంధిస్తున్న తీరు చూస్తుంటే కూటమి ప్రభుత్వం ఒక నియంతృత్వ పాలన సాగిస్తూ పైశాచిక ఆనందం పొందుతుందన్న విషయం ప్రజలం దరికీ అర్థమవుతుందన్నారు. మొదట పిన్నెల్లి రామకృష్ణారెడ్డి నుంచి మొన్న కాకాణి గోవర్ధన్ రెడ్డి అరెస్టు వరకు ఎలాంటి సంబంధం లేని కేసులు వైసీపీ నేతలపై బనాయించి వారిని అక్రమంగా జైల్లో పెట్టి ఇబ్బందులకు గురి చేయడం జరుగుతుం దన్నారు. ఈరోజు జోగి రమేష్‌ని కూడా సంబంధం లేని కేసులో అరెస్టు చేసి జైల్లో పెట్టి నిర్బంధించారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వంలో చీప్ లిక్కర్ అక్రమంగా తయారు చేసి బాటిల్ పది రూపాయలకు అమ్మడాని జోగి రమేష్ ప్రశ్నించినందుకు ఆయనపై అదే అక్రమ కేసు బనాయించడం అత్యంత జుపుక్సాకమన్నారు.

ఆరోజు స్కిల్ కేసులో చంద్రబాబునాయుడిని అన్ని ఆధారాలు ఉండి అరెస్టు చేస్తే ఒక తండ్రిని అరెస్టు చేస్తే ఆ బిడ్డ బాధ ఎలా ఉంటుందని లోకేష్, పవన్ కళ్యాణ్ మాట్లాడిన మాటలు గుర్తున్నాయన్నారు. ఈరోజు ఎలాంటి సంబంధం లేని కేసులో జోగి రమేష్ పేరు..చేర్చి అక్రమంగా అరెస్ట్ చేస్తే ఆ కుటుంబం ఎంత మానసిక వేదన అనుభవిస్తుందో వీరికి గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. ఇంత అరాచక పాలన ఎక్కడా చూడలేదన్నారు. ఈరోజు కూటమి ప్రభుత్వం చేస్తున్న అక్రమాలు, అన్యాయాలను ప్రశ్నించేందుకు ప్రజలు పెద్ద ఎత్తున రోడ్డెక్కి నిరసన తెలియజేయడం ఆ పార్టీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిదర్శనమన్నారు. ఇదే వ్యవహార శైలితో కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తే ప్రజలే ఆ పార్టీ నేతలకు బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

# అంతర్జాతీయ వయో వృద్ధుల వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ



**కొత్తగూడెం, (న్యూస్ టైమ్స్):** అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జరుగుచున్న ఈ నెల 12వ తారీఖు నుండి 19 వరకు జరుగుతున్న అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవ వారోత్సవాలలో భాగంగా నేడు అడిషనల్ కలెక్టర్ విద్యా చందన (లోకల్ బాడీస్) మరియు జిల్లా సంక్షేమ అధికారిణి స్వర్ణలత లేనినా ఆధ్వర్యంలో సంయుక్తంగా పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ అన్ని లైన్ డిపార్ట్మెంట్స్, స్వచ్ఛంద సంస్థలు ఈ వారోత్సవాలలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. జిల్లా సంక్షేమ అధికారిణి స్వర్ణలత లేనినా మాట్లాడుతూ నేటి సమాజంలో వృద్ధులు ఆదరణకు నోచుకోవడం లేదని, కొంతమంది కుటుంబ సభ్యులు వృద్ధులను పోషణ బాధ్యతలు నిర్వహించకుండా వారిని హింసిస్తున్నారని, వయో వృద్ధులకు ఉన్న చట్టం, హక్కును అందరికీ తెలిసేలా ఈ వారం రోజులు గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ సైదులు, సీనియర్ సిటిజన్స్ సభ్యులు నాగేశ్వర రావు, సందీప్, బ్రహ్మ కుమారి మహేశ్వరి, సిడిపివోలు పద్మ, లక్ష్మీ ప్రసన్న, కార్యాలయ సిబ్బంది వర ప్రసాద్, నరేష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# దేశ సమైక్యతకు వల్లభాయ్ పటేల్ చేసిన కృషి మరువలేనిది

### - వల్లభాయ్ పటేల్ గుర్తుగా రన్ ఫర్ యూనిటీ - అమలాపురంలో రన్ ఫర్ యూనిటీ




**అమలాపురం, (రాజధాని వార్తలు):** దేశ సమగ్రత, సమైక్యతను పెంపొందించడంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన సేవలు దేశ ప్రజలు ఎన్నటికీ మరువలేరని అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధుర్ అన్నారు. దేశ సమైక్యతను చాటి చెప్పేలా అమలాపురంలో జరిగిన రన్ ఫర్ యూనిటీతో ఐఖ్యతను చాటారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని ఏక్తా దివస్‌లో భాగంగా అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం ఎంపీ గంటి హరీష్ బాలయోగి ఆధ్వర్యంలో రన్ ఫర్ యూనిటీ కార్యక్రమం నిర్వహించారు. భారత స్వతంత్రం అనంతరం దేశాన్ని ఏకం చేయడంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ పోషించిన కీలక పాత్రకు గౌరవంగా ఆయన పుట్టిన రోజున జాతీయ ఐక్యతా దినోత్సవంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని ఎంపీ గంటి హరీష్ మాధుర్ అన్నారు. దేశ ఐక్యత, సమైక్యత కోసం ప్రజలకు శాంతి సందేశం ఇవ్వడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ప్రతి సంవత్సరం అక్టోబర్ 31న "రన్ ఫర్ యూనిటీ" కార్యక్రమం నిర్వహించబడుతుందన్నారు. దేశ ఐక్యతా అఖండత పరిరక్షణకు ప్రతిజ్ఞ చేయించారు. జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ మాట్లాడుతూ దేశంలోని 500కి పైగా దేశిక సంస్థానాల సమ్మేళనంతో ఐక్య భారతంగా నిర్మించడంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ ప్రముఖ పాత్ర పోషించారన్నారు. ఆయన సేవను స్మరించుకుంటూ రన్ ఫర్ యూనిటీ ద్వారా మనందరం ఐక్యతకు, సమైక్యతకు అంకితమవుదామనే సందేశాన్ని ఇచ్చారన్నారు. కళాశాలల విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు నాయకులు, నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జాతీయ పతాకాన్ని చేత బూని ఐక్యతను చాటుతూ స్థానిక ఎస్ కే బీ ఆర్ కళాశాల నుంచి పురవీధుల మీదుగా గడియార స్తంభం వరకు రన్ ఫర్ యూనిటీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వి నిర్మల్ కుమార్, డీసీఎంఎస్ చైర్మన్ పెచ్చెట్టి చంద్రమౌళి, మున్సిపల్ మాజీ చైర్మెన్ చిక్కాల గణేష్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు అడబాల సత్యనారాయణ, రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లా పవన్ కుమార్, గంధం పల్లంరాజు, మోకా వెంకట సుబ్బారావు, కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పెట్టుబడులకు గమ్యస్థానంగా హైదరాబాద్




**న్యూఢిల్లీ:** హైదరాబాద్ ప్రపంచవ్యాప్త పెట్టుబడి దారులకు ఉత్తమ గమ్యస్థానమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. అంతర్జాతీయ స్థాయి మౌలిక వసతులు, పరిశ్రమలకు అనువైన వాతావరణం, భద్రతకు ఎటువంటి ఢోకా లేకుండా భౌగోళికంగా కేంద్ర స్థానంలో హైదరాబాద్ ఉందన్నారు. భారతదేశంలో పెట్టుబడులకు హైదరాబాద్ ముఖ ద్వారమని సీఎం తెలిపారు. జీసీసీలకు గ్యమస్థానంగా ఉన్న హైదరాబాద్‌లో పెట్టుబడులకు ముందుకు రావాలని సీఎం పారిశ్రామికవేత్తలను ఆహ్వానించారు. దేశంలోనే పెద్ద సంఖ్యలో యువత, వేగవంతమైన వృద్ధి రేటుతో ఉన్న రాష్ట్రం తెలంగాణ అని ముఖ్యమంత్రి అన్నారు. ఢిల్లీలో గురువారం జరిగిన అమెరికా సంయుక్త రాష్ట్రాలు–భారతదేశం వ్యూహాత్మక భాగస్వామ్య సదస్సులో ముఖ్యమంత్రి ప్రసంగించారు. తెలంగాణలో గత 35 ఏళ్లుగా కాంగ్రెస్‌తో పాటు అనేక పార్టీలు ప్రభుత్వాలకు సారథ్యం వహించినా పెట్టుబడులకు, పెట్టుబడిదారులకు అందరూ మద్దతుగా నిలిచారని ముఖ్యమంత్రి వివరించారు. మహిళా సాధికారిత, నాణ్యమైన విద్య, యువతకు నైపుణ్య శిక్షణ, పట్టణాభివృద్ధితో పాటు మెరుగైన వసతులు, అత్యున్నత జీవన ప్రమాణాలతో కూడిన అంతర్జాతీయ స్థాయి నగరంగా హైదరాబాద్‌ను నిలపడమే తన ప్రథమ ప్రాధాన్యత అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. గత 23 నెలల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ముఖ్యమంత్రి వివరించారు. అద్భుతమైన మౌలిక వసతులతో 30 వేల ఎకరాల్లో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో భారత్ ఫ్యూచర్ సిటీ భారతదేశంలోనే నూతన నగరంగా మారుతుందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. మూసీ నదీ పునరుజ్జీవనం పూర్తయితే లండన్, టోక్యో, దుబాయి, సియోల్ రివర్‌ఫ్రంట్‌ల మాదిరే హైదరాబాద్ నైట్ ఎకానమీ కొత్త దశలోకి ప్రవేశిస్తుందని సీఎం అన్నారు. డ్రై పోర్ట్, మెట్రో విస్తరణ, రీజినల్ రింగ్ రోడ్, రేడియల్ రోడ్లు, ట్రిపుల్ ఆర్ మధ్య మాన్యుఫ్యాక్చరింగ్ జోన్ వంటి కీలక ఇన్‌ఫ్రా ప్రాజెక్టుల పురోగతిని వివరించిన ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి చైనా 1 మోడల్‌కు గ్లోబల్ సమాధానం తెలంగాణ అవుతుందని అన్నారు. హార్వర్డ్, స్టాన్‌ఫోర్డ్, ఆక్స్‌ఫర్డ్ వంటి ఐవీ లీగ్ విశ్వవిద్యాలయాలు హైదరాబాద్‌లో ఆఫ్‌షోర్ క్యాంపస్‌లు ఏర్పాటు చేస్తే తక్కువ ఖర్చు, సులభమైన వీసా విధానాలతో దక్షిణాది దేశాల విద్యార్థులకు నాణ్యమైన విద్య లభిస్తుందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ప్రపంచ స్థాయి విద్యా సంస్థలను ఆహ్వానించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆహ్వానం మేరకు మా సభ్యులలో అత్యధికులం డిసెంబర్ 8, 9 తేదీల్లో హైదరాబాద్‌లో జరిగే గ్లోబల్ సమ్మిట్‌కు హాజరవుతాం అనిడా. ముఖేష్ ఆఘి అన్నారు. తెలంగాణ విజన్‌ను దగ్గరగా తెలుసుకోవాలని మేమంతా ఆసక్తిగా ఉన్నాం..డిసెంబరు 8,9 తేదీల్లో హైదరాబాద్‌లో జరగనున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు హాజరు కానున్నట్లు అమెరికా–భారత్ వ్యూహాత్మక ఫోరం అధ్యక్షుడు ముఖేష్ ఆఘి తెలిపారు.

